స్థాపితము 1926 రిజిస్టర్ నం 5 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి

సంపుటి 15 సంచిక: 3 - :: హైదరాబాద్ బుధవారం 3 - 1 - 1962 :: - 6 పేజీలు 7 నయాపైసలు

కాంగ్రెసు మహాసభాస్థలికి తుదిమెరుగులు

శ్రీకృష్ణపురి, జనవరి 2

జనవరి 4వ తేదీన కాంగ్రెసు 67వ మహాసభలు ప్రారంభం కానున్న పెండాల్ నిర్మాణములో తుది మెరుగులు దిద్దబడుతున్నవి. 22 సంవత్సరాల తరువాత భారతజాతీయ కాంగ్రెసు మహాసభలు బిహారులో జరుగుతున్నవి. 1940లో బిహార్ లోని రామ్‌నగర్ లో మౌలానా ఆజాద్ అధ్యక్షతన కాంగ్రెసు మహాసభ జరిగింది.

640 ఎకరాల స్థలములో ఈరాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన శ్రీ శ్రీ శేషులు డాక్టరు శ్రీకృష్ణసిన్హా పేర కాంగ్రెసు మహాసభలకై ఇక్కడ చిన్న పట్టణము అన్నివాంగులతో వెలసింది.

ఎమర్జెన్సీ ఉద్యోగుల తొలగింపు

తాజా పరిస్థితిపై ప్రభుత్వ స్పష్టీకరణ

హైద్రాబాద్, జనవరి 2

ఒక సంవత్సరముకన్నా ఎక్కువ సర్వీసుగల ఎమర్జెన్సీ ఉద్యోగుల స్థానే ఆమోదింపబడిన అభ్యర్థుల నియామకముగూర్చి పరిస్థితిని స్పష్టీకరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్తర్వును జారీచేసింది.

1962 జనవరి మొదటి తేదీ తరువాతగూడా ఆశ్రమపు నియామకాల కొనసాగించే అధికారులపై ప్రభుత్వము డిసిప్లినరీ చర్యను తీసుకోగలదు. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం. పి. పాయ్ సంతకంతో విడుదల చేయబడిన తాజా ఉత్తర్వులో పై అంశము స్పష్టీకరించబడింది.

పశ్చిమ న్యూగినీ సమస్యపై హాలెండ్ సామరస్య వైఖరి

ప్రజల స్వయం నిర్ణయ ప్రతిపాదనను వదలుకొన సంసిద్ధత

ఇండోనీషియా గూడా నిర్నిబంధంగా సంప్రదింపులకు రాగలదని ఆశాభావం

దిహేగ్, జనవరి 2

పశ్చిమ న్యూగినీ సమస్యను అక్కడి ప్రజలకు స్వయం నిర్ణయాధికారాన్ని ఇవ్వడముద్వారా పరిష్కరించాలని ఇంతకాలం నుండి హాలెండ్ ప్రభుత్వము పెడుతున్న షర్తును విరమించుకోవడానికి ఇండోనీషియాతో సంప్రదించడానికి హాలెండ్ ప్రధాని ప్రొఫెసర్ జాన్ డిక్వే సంసిద్ధతను వ్యక్తపరచారు.

హాలెండ్ పార్లమెంటులో ప్రధాని జాన్ డిక్వే ఈ నిర్ణయాన్ని ప్రకటించాడు. పశ్చిమ న్యూగినీ సమస్యపై ఈతను చేసిన ప్రకటనను హాలెండ్ పార్లమెంటు దిగువ సభలో విదేశాల పెక్కు దౌత్య ప్రతిపాదులు విన్నారు.

హాలెండ్ ఇండోనీషియాతో సంప్రదించడానికి ఇంతకాలముగా పెడ్తున్న "పశ్చిమ న్యూగినీ ప్రజల స్వయం నిర్ణయాధికారము" అనే ప్రధానమైన షర్తును వదలుకుంటున్నదంటే వారి ప్రయోజనాల నిర్లక్ష్యము చేస్తున్నదని కాదని ఇండోనీషియాతో జరిపే సంప్రదింపుల్లో వారిని గూర్చి తన్నుక చర్చిస్తుందని ఇండోనీషియా గూడా ఈసమస్యపై ఎట్టిషర్తులు పెట్టకుండా సంప్రదించడానికి సిద్ధపడుతున్నదని వివరించాడు వీరు.

1949లో హాలెండ్‌నుండి ఇండోనీషియా స్వాతంత్ర్యము పొందినప్పటి నుండి పశ్చిమన్యూగినీ సమస్య నలుగుతున్నది. గడచిన సెప్టెంబరులో హాలెండ్ పశ్చిమ న్యూగినీని సమితి ఆధ్వర్యములో ఉంచి అక్కడి ప్రజలకు స్వయం నిర్ణయాధికారాన్ని ఇవ్వడముద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని ప్రతిపాదించింది.

పోస్టల్ టెలిగ్రాఫ్ సంబంధాలు

ఇండోనీషియా హాలెండ్‌తో గల పోస్టల్ టెలిగ్రాఫ్ సంబంధాలు నేడు తెగతెంపులు చేసుకున్నది. డచ్ జనరల్ పోస్టాఫీసు ఈ సమాచారాన్ని వెల్లడిచేసింది. 1960 ఆగస్టు 17నుండే ఈరెండు దేశాలమధ్య దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకోబడినవి.

ఆయుధాల ఎగుమతి నిషేధం

కోపెన్‌హేగన్, జన 2

ఇండోనీషియాకు డేనిష్ తయారీ ఆయుధాల ఎగుమతి నిషేధింపబడింది ఇండోనీషియా హాలెండ్ సంబంధాలు బాగుపడిన తర్వాత ఈ ఆయుధాల ఎగుమతి పునరుద్ధరింపబడగలదు.

పర్వతారోహక బృందం మృతి

ఓహిటా (క్యుషు), జనవరి 2

హిమాచ్ఛాదితమైన కమ్య పర్వతాన్ని ఎక్కే ప్రయత్నములో నిన్న 8 మందిగల యువ పర్వతారోహకుల బృందము మంచుతుఫానుకు మధ్యగట్టి చనిపోయారు. ఈ బృందంలో ఇద్దరు యువతులు గూడా కలరు మరో ఇద్దరి జాడ కాన్పించడంలేదు జపాన్ దక్షిణ దీవిలోగల యీ పర్వతంమీద 1780 మీటర్లఎత్తున వీరిమృతదేహాలు కాన్పించాయి.

భారతదేశంలో డేనిష్ ప్రధాని పర్యటన

కోపెన్‌హేగన్, జనవరి 2

డేనిష్ ప్రధాని విగ్గో కాంప్‌మాన్ బొంబాయికి జనవరి 18వ వచ్చి 29 వ తేదీవరకు భారతదేశంలోపర్యటిస్తారు. జనవరి 19వ ఈతను ప్రధాని నెహ్రూను ఢిల్లీలో కలుస్తారు.

17 చలిచావులు

ఖగారియా, జనవరి 2

ఖగారియా సబ్‌డివిజనులో గత పన్నెండు రోజులనుండి విపరీతమైన చలివల్ల 17గురు చనిపోయారు. వెయ్యికి పైగా పశువులు చచ్చాయి ఈ డివిజనులో ఓలకు 200 బ్లాంకెటులు పంచబడినవి.

పండుగ ప్రమాదాలు

న్యూయార్కు, జనవరి 2

నూతన ఆంగ్ల సంవత్సరాది సెలవుల సందర్భముగా జరిగిన ప్రమాదాలలో కనీసము 881 మంది అమెరికనులు మరణించారని అంచనా వేయబడింది. వీరిలో 89 మంది అగ్ని ప్రమాదాలలోను 59 మంది ఇతర ప్రమాదాలలోను చనిపోయినట్లు తెలుస్తున్నది.

కెనడాలో రోడ్డు ప్రమాదాలలో 26గురు చనిపోయారు. మరో 17గురు ఇతర ప్రమాదాలలో చచ్చారు.

.....

రిక్షా డ్రైవరుకు కత్తిపోట్లు

హైద్రాబాదు, జన 2

గతరాత్రి రిక్షా డ్రైవర్ మహ్మద్ యూసుఫ్‌ను ఎవరో ఒకవ్యక్తి గోలీగూడాలోని సిక్కు గురుద్వారా వద్ద కత్తితోపొడిచి పారిపోయాడు.

అప్టల్ గంజ్ పోలీసు ఈ రిక్షాడ్రైవరును చికిత్సకై ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చింది. ఈ రిక్షాలో కొందరు స్త్రీలు ఉన్నారని ఆ అపరిచితవ్యక్తి వచ్చి రిక్షానుముందుకు పాగనివ్వకఅటకాయించడంవల్ల ఘర్షణ ప్రారంభమైదని దానిపై అతను కత్తితో పొడిచాడని తెలుస్తున్నది. పోలీసు నేరస్తుకై వెదకుతున్నారు.

నడుస్తున్న రైళ్ళలో హత్యలు

కలకత్తా, జనవరి 2

అప్‌బొంబాయి మెయిలు లేక అప్ డౌన్ ఎక్స్‌ప్రెస్‌లో గత శనివారం వేకువఝామున కోడార్మా-హజారిబాగ్ స్టేషన్‌లమధ్య ఎవరో నల్గురు ప్రయాణీకులహత్యచేశారు చంపబడిన వారిలో ఇరువురు స్త్రీలుకలరు ఐదవ వ్యక్తి స్పృహతప్పినస్థితిలో రైలు పట్టాలపై దొరికాడు దుండగులు వీరిని చంపినతర్వాత రైల్లోనుండి క్రిందపడవేసినట్లు తెలుస్తున్నది.

రైల్వేలచే గిడ్డంగి సౌకర్యాల కల్పన

న్యూఢిల్లీ, జనవరి 2

రైల్వేద్వారా రవాణా అయ్యే సరుకులు గమ్యస్థానం చేరాక డెమరేజి వార్ఫేజి చార్జీలు లేకుండా అనుమతించే గడువు పూర్తి అయిన తర్వాత కూడా గరిష్ఠంగా 8 రోజుల వరకు సాధారణ వాణిజ్యపు సరుకులకు గిడ్డంగి సౌకర్యాలు కల్పించడానికి రైల్వేవారు నిర్ణయించారు నిన్నటి నుంచి భారత రైల్వేల సవరణ చట్టం అమలులోకి వచ్చిన ఫలితముగా యీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందువల్ల సాధారణ వాణిజ్యపు సరుకులకు గిడ్డంగి సౌకర్యాలు కల్పి చేనిమిత్తమై ఒక మిలియన్ చదరపు అడుగులమేరకు షెడ్డులు విస్తరించేస్తారు.

అయితే పశుగణానికి, పెళ్ళి లు డు వస్తువులు, ఇతర అపాయకరమైన సరుకులకు ఇట్టి సౌకర్యాలు కల్పించరు.

బ్రాజిల్‌కు భారత రాయబారి నియామకం

న్యూఢిల్లీ, జనవరి 2

ప్రస్తుతము ఆస్ట్రేలియా, న్యూజిలాండులలో భారత హైకమీషనరుగా ఉన్న శ్రీ సమరేంద్రనాథ్ సేన్ బ్రాజిలుకు భారత రాయబారిగానియమితులయ్యారని. ఆయన 1962 ఏప్రిల్ లో తమ నూతన పదవిలో చేరతారని భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడి చేసింది.

అప్లయిడ్ మ్యాన్ పవర్ ఇన్‌స్టిట్యూట్

ఫిబ్రవరి నుండి ఢిల్లీలో నెలకొల్పబడనున్న వైనం

న్యూఢిల్లీ, జనవరి 2

వచ్చే మాసారంభమున మానవశక్తి వినియోగ పరిశోధనసంస్థ (అప్లయిడ్ మ్యాన్‌పవర్ ఇన్‌స్టిట్యూట్) ఒకటి ఢిల్లీలో పనిచేయుట కారంభిస్తుంది. కార్మిక శక్తిని మెరుగు పరచి వినియోగించుటలో యీ సంస్థ తోడ్పడుతుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్కయు, పారిశ్రామిక, యితర సంస్థలయొక్కయు సహకారంతో యీసంస్థ పనిచేస్తుంది.

54 గురు సభ్యులతో కూడియుండు యీ సంస్థ ఒక అధ్యక్షుని, ఇద్దరు ఉపాధ్యక్షులను డైరెక్టర్‌ను ఎన్నుకుంటుంది. డైరెక్టరును ప్రభుత్వం నియమిస్తుంది. కార్మిక మంత్రిత్వాలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు, పబ్లిక్, ప్రయివేటు రంగాలకు, యజమానులకు, కార్మికులకు, విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్‌కు, అఖిలభారత వైద్య కౌన్సిల్‌కు, ఇంజనీర్ల సంస్థ మొదలైన వాటికి యిందు ప్రాతినిధ్య ముంటుంది.

ప్రారంభదశలో సంస్థ రెండు విభాగాలుగా నుండుంది. ఒక విభాగం మానవశక్తి లెక్కలు, మానవశక్తి అవసరాలు. అవసరాలు మానవ శక్తి పరిశోధన విభాగాలను చూస్తుంది. సంస్థ ఆయత్తతలను, ఉద్యోగాలకై శిక్షణ, వృత్తిలో మార్గదర్శకత్వం, ప్రస్తుతమున్న మానవ శక్తిని మెరుగు పరచి వినియోగించుట తదితర విషయాలను రెండవ విభాగం చూస్తుంది

అల్జీరియా ఘర్షణల్లో 12 గురి మృతి

మృతుల్లో 8 మంది యూరోపియన్లు

అల్జియర్స్, జనవరి 2

ముస్లిం జాతీయ తిరుగుబాటుదారులకు వామ పక్షీయులకు జరిగిన ఘర్షణల వల్ల నిన్న అల్జీరియాలో 12 గురు చనిపోయారు. 87 గురు గాయపడ్డారు. గాయపడిన వారిలో 29 మంది. మరణించిన వారిలో 8 గురు యూరోపియన్లు.

బి. ఎన్. దాతార్‌కు బెల్గాంలో పోటీ

బెల్గాం, జనవరి 2

బెల్గాం దక్షిణనియోజకవర్గంనుండి లోక్‌సభకు కేంద్ర డిప్యూటీ హోంమంత్రి దాతార్‌కు పోటీగా డి. ఎ. జాటి ఎం. పి. (రిపబ్లికన్) పోటీచేస్తున్నారు మహారాష్ట్ర ఏకీకరణ సమితి బలపరుస్తున్నది. ఇక్కడి వాల్గులతల ఓటర్లలో రిపబ్లికు పైగా షెడ్యూల్డు కులాలవారున్నారు.



(1) పై చిత్రం:- కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి ఈ నెల మొదటి తేదీన 22 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. (2) దిగువ చిత్రం:- మురార్జీతో పాటు రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి అలూరి, ఎగ్జిబిషన్ సొసైటి కార్యదర్శి ఈచిత్రంలో కలరు.

రాజధానీ నగరంలో భిక్షుక సమస్యా నిర్మూలన

హైద్రాబాదు, జనవరి 2

ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరంలో భిక్షుకులపీడను తొలగించడానికి వచ్చే ఏప్రిల్ నుండి నిర్మాణాత్మకమైన ప్రయత్నం జరుగుతుంది.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లివద్ద 8 ఎకరాల స్థలం తీసుకొని భిక్షుకగృహాల్ని ఏర్పరుస్తుంది. వారికి అక్కడ వివిధవృత్తులలో శిక్షణ ఇవ్వబడుతుంది. భిక్షుకకుక్షు వ్యాధి గ్రస్తులకు కార్పొరేషన్ నుండి తగుసహాయాన్ని ఇప్పించేందుకు సాంఘిక సంక్షేమ సంస్థల ప్రతినిధులు మున్సిపల్ అధికారుల కలిసి తమప్రతిపాదనల చర్చించారు.

గౌహాతిలో ప్రధాని కిచ్చి బహుమతులు

రైలు ద్వారా ఢిల్లీకి చేరవేయబడతాయట

గౌహతి, జనవరి 2

నూన్‌మతి నూనె శుద్ధి కర్మాగార ప్రారంభోత్సవ సందర్భంగా ప్రధానికి బహూకరించబడిన 6 నమూనా ఉత్పత్తులు ప్రేలు స్వభావం కలవైనందున విమానంలో తీసుకపోవుటకు వీలు కాలేదు కర్మాగారానికి చెందిన వ్యక్తి ఒకరు వాటిని రైలులో తీసుకవెళ్ళి ప్రధాని యింటిలో అందజేస్తారని జనరల్ మేనేజర్ మేజర్ జనరల్ సర్దానందే సింగు తెలిపారు.

.....

ఇంగ్లీషు పుస్తక ప్రతులజప్తు

హైద్రాబాదు, జనవరి 2

'ఫ్రస్ట్రేటెడ్ ఎథిక్స్ ఆఫ్ ది బాంబే మెట్రో ఆఫ్ నేత' అనే ఇంగ్లీషుపుస్తక ప్రతులను జప్తుచేసుకుంటూ ఢిల్లీనుండి నిస్సేరిటకు చేసిన ప్రకటన ఆంధ్రప్రదేశ్ గెజెటులో పునర్ముద్రించబడుతున్నది. ఈ పుస్తకం కొత్తఢిల్లీ "సరితా" మేగజిన్ వారిచే ఢిల్లీప్రెస్‌లో ముద్రించబడింది.

కోరు ధిక్కరణ నేరం

హైద్రాబాదు, జనవరి 2

కంటెంప్టు ఆఫ్ కోర్టు నేరం క్రింద శిక్ష వేయబడి అరెస్టు కాకుండా తప్పించుకుంటున్న పి. సుబ్బారావు హైద్రాబాదు నగరపోలీసు ఇనస్పెక్టరు కృష్ణస్వామిచే ఢిల్లీలో అరెస్టు చేయబడినాడు. హైకోర్టు ఈతనికి విధించిన నాలుగునెలల శిక్షను అనుభవింప చేయడానికి యీతను జైలుకు పంపబడినాడు.

మన్ మోహన్ సింగ్ మృతి

వరంగల్, జన 2

సాంఘిక కార్యకర్త మున్సిపల్ కౌన్సిలర్ అగు శ్రీ మన్ మోహన్ సింగ్ డిసెంబరు 31 వ తేదీన హృద్రోగంవల్ల మరణించారు. వీరి వయస్సు 45 సంవత్సరాలు.

కాంగ్రెస్‌కు ఓటివ్వండి

సిద్దిపేటలో మురార్జీ దేశాయి ఉద్బోధ

సిద్దిపేట, జన 2

ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి కాంగ్రెస్‌ను అధికారంలోనికి తేవాలని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటు చేయాలని కేంద్ర ఆర్థికమంత్రి మురార్జీ దేశాయి ఇక్కడ నేటి సాయంత్రం జరిగిన బహిరంగసభలో ప్రజలతో రారు. నేటిమధ్యాహ్నంనుండే కేంద్ర ఆర్థిక మంత్రి చూడటానికి సిద్దిపేట చుట్టు ప్రక్కల గ్రామాలనుండి వేలాది ప్రజలు వచ్చారు.

కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్‌లో మూడువందల స్థానాలకు అభ్యర్థులను నిలుపుతున్నదని ఇన్ని స్థానాలకు కాంగ్రెస్‌తో పాటు పోటీ పడే ప్రతిపక్షాలులేవని శ్రీ దేశాయి అన్నారు. ప్రధాని నెహ్రూ నాయకత్వంలో కాంగ్రెస్‌కే దేశాన్ని సమర్థంగానడిపే శక్తి ఉన్నదని చెప్పారు వీరు.

కమ్యూనిస్టుల అధికారములోనికి రానివ్వరాదని వారే అధికారంలోకి వస్తే భారత రిపబ్లిక్ అంతమవగలదని శ్రీ దేశాయి అన్నారు. చైనా 12 వేల చదరపుమైళ్ళ మనభూభాగాన్ని ఆక్రమించినా భారత కమ్యూనిస్టులు చైనానే బలపరుస్తున్నారని చెప్పారు. వారికి ప్రజాస్వామ్యంలో విశ్వాసము లేదన్నారు. ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతవహించారు.

బొంబాయిలో జవుళి మిల్లుకు నిప్పు

18 ఫైర్ ఇంజన్‌లతో చాదాపు 2 గంటల పోరాటం

బొంబాయి, జన 2

నేటిఉదయం సెంట్రల్ బొంబాయిలో ఒక జవుళిమిల్లుకు నిప్పంటుకోగా ఫైర్ బ్రిగేడుకు చెందిన అధికారులు సిబ్బంది చాదాపు 150 మంది 18 ఫైర్ ఇంజన్‌లతో 110నిమిషాలు పోరాడి మంటలను అదుపులోకి తెచ్చారు.

మిల్లుకు నిప్పంటుకొన్న విషయము తెలిసి ప్రాణ భయార్థం అటూ ఇటూ పరుగెత్తిన కార్మికులు పలువురు గాయపడినారు

భారతీయముస్లింలకు లీగ్ సలహా

మద్రాస్, జనవరి 2

ప్రత్యక్షంగా పార్లమెంటరీ కార్యకలాపాలలో పాల్గొనకుండా ముస్లింల ప్రయోజనాల కాపాడగలిగే రాజకీయపక్షాలు భారతదేశంలోని ముస్లింలు బలపరచాలని అఖిలభారత ముస్లిం లీగ్ భారతీయ ముస్లింలకు నేడు సలహా ఇచ్చింది.

ఢిల్లీకి మేజర్ టిటోవ్ రాక

న్యూఢిల్లీ, జనవరి 2

ఇండోనీషియాకు వెళ్ళుతూ మేజర్ మర్మన్ టిటోవ్ వాల్గు గంటలు ఆగిపోవడానికి ఇక్కడికి వచ్చారు తాష్కెంట్‌లో భారీగా మంచు కురుస్తున్నందువల్ల ఈతని విమానం అలస్యంగావచ్చింది ఢిల్లీకి. లేకుంటేభారత రాజధానిలో ఈతను పదిగంటలు గడిపేవారు.

జాతీయ గిడ్డంగుల అభివృద్ధిసంఘ పరిశీలక బృందం

కృష్ణాజిల్లా పర్యటన ముగింపు (మా. వి.)

విజయవాడ, జనవరి 2

జాతీయ గిడ్డంగుల అభివృద్ధి సంఘం ఏర్పాటు చేసిన "స్టడీటీమ్" వారు ఈనెల 26వ తేదీనుంచి 29 వరకు కృష్ణా గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో పర్యటించారు.

కేంద్ర ప్రభుత్వ సమాచార వివృద్ధి శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. పూరి, జాతీయ గిడ్డంగుల అభివృద్ధిబోర్డు కార్యదర్శి శ్రీ వి. ఎం. చిట్నిస్ స్టేట్ బ్యాంకాఫ్ ఇండియా అభివృద్ధిశాఖాధికారి శ్రీ ఎస్. ఎస్. ముత్తు రిజర్వుబ్యాంకు డిప్యూటీ చీఫ్ ఆఫీసర్లు శ్రీ ఎ. ఎస్. విశే, కె. సి. చెరియన్, ఎన్. సి. డి. బోర్డు రిసెర్చి ఆఫీసర్ శ్రీ సి. టి. కుర్‌లాని, అసిస్టెంటు అగ్రికల్చరల్ మార్కెటింగ్ అడ్వయిజరు శ్రీ సి. కె. హావాలాని గార్లు ఈ బృందంలో వున్నారు.

వీరు కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలలో పర్యటించారు. వారి వెంట శ్రీ కె. రామకృష్ణయ్య ఉన్నారు.

బందరు, కైకలూర్లు వెళ్ళి అక్కడగల సహకార సంఘాలను పరిశీలించారు.

హైద్రాబాద్ వెళ్ళి అక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ కార్యదర్శితో చర్చలు జరిపిన తరువాత బృందము జరిపిన పరిశీలనల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయోత్పత్తుల మార్కెటింగ్ విషయంలో సిఫార్సులను అందజేస్తారు.



ప్రభుత్వ రంగంలో తొలి నూనె శుద్ధి కర్మాగారానికి నూతనివద్ద జనవరి 15 తేదీన ప్రారంభోత్సవం జరిగిన సందర్భంగా విడుదల చేయబడిన ప్రత్యేక పోస్టల్ స్టాంపు.

'సంగీతభూషణ్' పరీక్షలు

హైద్రాబాదు, జన 2

రాష్ట్ర సాంకేతికవిద్య, శిక్షణల బోర్డు సంగీతభూషణ (తెలుగు కన్నడ భాషలలో) డిప్లొమాలు ప్రభుత్వ పరీక్షలు, 1962 ఫిబ్రవరి 15 తేదీన నిర్వహిస్తుంది ఈ పరీక్షలు హైదరాబాదులో హైద్రాబాదు కేంద్రంలో మాత్రమే జరుగుతుంది. పరీక్ష టైం టేబుల్ వివరాలను తర్వాత ప్రకటిస్తారు.

1. హిందూస్తానీ సంగీతము, 2 హిందూస్తానీ వాద్య సంగీతము (సితారు). 3. కర్నాటక గాత్ర సంగీతము, 4. కర్నాటక వాద్యసంగీతం (వయోలిన్)

కర్నాటక వాద్య సంగీతం (వీణ). 6. కథక్ నృత్యం 7. భరత నాట్యం. ప్రైవేటు అభ్యర్థులుకూడా పై విభాగాలలోని ఏవిషయాలకు పరీక్ష నయినా ఇవ్వవచ్చు. ఎలా పైద్రాబాదు. తిలక్ రోడ్డులో ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాలు నిర్వహించే ప్రత్యక్ష, ప్రాతమూలక "అడ్మిషన్ టెస్టు" లో వారు ఉత్తీర్ణులు కావాలి పరీక్ష ఇవ్వదలచే అభ్యర్థులు మెటనే కళాశాల ప్రిన్సిపాలుని ఆఫీసు వేళలలో కలుసుకోవాలి.

అడ్మిషన్ టెస్టు ఫీసు రూ. 2, ప్రభుత్వ పరీక్ష ఫీజు రూ 15 లు. దీనిని చాపను చేయడంగానీ, వచ్చేపరీక్షలకు నర్దుబాటు చేయడం గానీ జరగదు.

దేశములో గోధుమ, వరిపంటల స్థితి

గత ఏడుకన్నా దిగుబడి అధికంగా ఉండే అవకాశం

మద్రాస్, జన 2

గత సంవత్సరంకన్నా ఈఏడు వరి పంట బాగా పండే అవకాశాలు కలవని గత సంవత్సరం 88.9 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తికాగా ఈ ఏడు 35 మిలియన్ టన్నుల బియ్యం ఉత్పత్తి కావచ్చని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ ఇక్కడ తెలిపారు.

ఈసంవత్సరం గోధుమపంటగూడా బాగా పండే అవకాశాలున్నాయి. గతసంవత్సరం పండిన 10.7 మిలియన్ టన్నులకన్నా ఈఏడు గోధుమ పంట ఎక్కువ పండవచ్చును అని కేంద్ర వ్యవసాయ మంత్రి సూచించారు.

డాక్టర్ దేశ్‌ముఖ్ బొంబాయి నుండి నేడు ఇక్కడికి విమానంలో వచ్చారు. విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ ఏడు ప్రతిపంట బాగాలేదని ముఖ్యంగా మహారాష్ట్రలో ప్రతిపంట దెబ్బతిన్నదని అన్నారు మహారాష్ట్ర ప్రభుత్వం పత్తి ఉత్పత్తిదారులకు ఇవ్వవలసిన హామీని గూర్చి ఆలోచిస్తున్నది. హైద్రాబాద్ మరియు కేరళలో జాతీయ వ్యవసాయసహకార మార్కెటింగ్ ఫెడరేషన్ కార్యాలయాలు త్వరలో తెరవబడుతాయని శ్రీ దేశ్‌ముఖ్ తెలిపారు.

బొంబాయిలో పశువుల ఇన్సూరెన్స్ పథకం అమలులో ఉన్నదని పంజాబ్ లో పశువుల ఇన్సూరెన్స్ పథకం త్వరలో అమలులోనికి రాగలదని చెప్పారు వీరు.

కటాంగాలోని యూనియన్ మైనరీ

చెల్లించాల్సిన పన్నుబకాయాలకై అదౌలా ప్రభుత్వ కెయిము

లియోపాల్డువిల్లి, జనవరి 2

కటాంగాలోని గనుల కేంద్ర సంస్థ పన్నులు మరియు డివిడెంట్లరూపంలో ఇంతవరకు 82 మిలియన్ డాలర్లుబాకీ పడిఉన్నదని కాంగో కేంద్రప్రభుత్వం నేడు క్లెయిమ్ చేసింది ఈబకాయాలను చెల్లించుటకు బ్రస్సెల్స్‌లోనిజనరాయ కాంద్వారా కాంగో కేంద్రప్రభుత్వం కోరింది యూనియన్ మైనరీ ప్రధాన కార్యాలయం బ్రస్సెల్స్‌లో ఉన్నది. ఈ కంపెనీ నియమావళిని అనుసరించి ఇది కాంగో కేంద్రప్రభుత్వానికి చెల్లించాలి.

యూనియన్ మైనరీ ఈబకాయాల కటాంగాలోని రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించినటుల సమాధాన మిచ్చింది. పోంటీ యూనియన్ మైనరీ ఇచ్చే డబ్బుతో ఆయుధాలు మందుగుండు సామగ్రిని తమవైన్యానికి కొంటుండవచ్చునని భావించబడుతున్నది. ఎలిజబెత్‌విల్లిలోని యూనియన్ మైనరీ కార్యాలయంలో చాలా ఆయుధాలు మందుగుండు సామగ్రి బయలు పడినందున దాని మేనేజర్‌ను సమితి అధికారులు అరెస్టు చేశారు.

బెజా తిరుగుబాటు ఫలితంగా ఇద్దరిమృతి

5 మందికి గాయాలు

లిస్బన్, జనవరి 2

నిన్నఉదయం బెజాలో తిరుగుబాటు జరిపినవారిలో ఒకరు మరణించారు. 5 గురు గాయపడినారు. పారిపోవుటకు యత్నించిన మిగతావారు అరెస్టుచేయబడ్డారు. సైనిక అండర్ సెక్రెటరీకూడా మరణించాడు. అయితే ఆయన మరణానికి కారణం తిరుగుబాటు దారులా? కాదా? అనునదిమాత్రంతేల లేదు. గాయపడిన తిరుగుబాటు దారులలో వారి నాయకుడు క్యాప్టెన్ వరేలాగోమ్స్ వున్నారని ప్రభుత్వం ప్రకటించింది.

తిరుగుబాటుదారులు కార్లలోవచ్చి సెంట్రీపై దాడిచేసి సైనిక శిబిరాలను వశపరచుకున్నారనిసైనికమంత్రి బ్రిగేడియర్ జనరల్ మారియో డి సిల్వా విలేఖరులతోచెప్పారు. అయితే సెంట్రీ యిచ్చిన అలారంవల్ల సైన్యం అచటికి వచ్చి తిరుగుబాటుదారులనువశపరచుకున్నదట. బెజాటౌన్‌లో పరిస్థితి తిరిగి యథాస్థితికివచ్చింది. దేశంలోని వివిధభాగాలలో 18 గురు సివిలియన్ అధికార్లు అరెస్టు చేయబడినట్లు సాయంత్రావార్తాపత్రికలు వెల్లడించినవి

పోర్చుగీసు ప్రధాని సాలాజార్ ప్రభుత్వాన్ని కూలద్రోయుటకు 1959 మార్చి 12 న జరిగిన ఉద్యమానికి నిన్నటి తిరుగుబాటుకు సంబంధమున్నదని భావించబడుచున్నది.

.....

'ఇండస్ మార్గు' మాస పత్రిక ప్రారంభోత్సవం

నల్లగొండ, జనవరి 2

పారిశ్రామిక రంగానికి చెందిన కొత్త మాసపత్రిక ఇండసుమార్గును నిన్న సాయంత్రము యిక్కడ ఆవిష్కరిస్తూ రాష్ట్రప్రభుత్వ పరిశ్రమల శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ ఓక్స్ పారిశ్రామికముగా శీఘ్రగతిని అభివృద్ధినిసాధిస్తున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానము వహిస్తున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తము చేశారు.

ఈ రాష్ట్రములో వున్న ఖనిజ ఆటవీ సంపదలు ఒకదానివెంట ఒకటి విద్యుత్‌ప్రాజెక్టులద్వారా వినియోగంలోకి వచ్చే అవకాశాలు వున్నవన్నారాయన. రెండు పంచవర్ష ప్రణాళికలు యిక్కడ అమలు జరిగాయని మూడవ పంచవర్షప్రణాళిక ప్రారంభమైనదని యీప్రణాళికా కాలములో వివిధ రకాలకు చెందిన పరిశ్రమలు నెలకొల్పబడనున్నాయని వీటికొరకు ప్రభుత్వము పెద్ద పెద్ద మొత్తాలను కేటాయిస్తున్నదని పరిశ్రమల అసిస్టెంట్ సెక్రటరీ తెలియచేశారు.

రాష్ట్రవాణిజ్యపరిశ్రమల మండలుల సమాఖ్యఅధ్యక్షులు శ్రీ మాచర్ల రామారావు ప్రత్యేక స్థాయికి చెందిన యిలాంటి పత్రికలు ప్రారంభించవలసిన అవసరమెంతయినా వున్నదన్నారు. "ఇండస్ మార్గు" మాస పత్రికకు సంపాదకత్వము వహిస్తున్న శ్రీ రామారావును అభినందిస్తూ ఈపత్రిక పరిశ్రమల ప్రగతికి వాణిజ్యపురోగతికి తోడ్పడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తము చేశారాయన.

గుంటూరుజిల్లా క్రీడోత్సవాలు

కలెక్టర్ అధ్యక్షతన

(స్వ. విలేఖరి)

గుంటూరు, జనవరి 2

గుంటూరుజిల్లా శిశుల పోటీల కార్యక్రమాన్ని పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. పొన్నయ్య ప్రారంభించారు. కలెక్టరు శ్రీ శ్రీవణ్ కుమార్ అధ్యక్షత వహించారు. శ్రీమతి శ్రీవణ్‌కుమార్ విజేతలకు యోగ్యతా పత్రాలను, షీల్డులను పంచిపెట్టారు.

జిల్లా కలెక్టరు మాట్లాడుచూ, రామన్న సంవత్సరము జరుగనున్న పోటీలలో ఇంకను అధిక సంఖ్యాకులు పాల్గొనవాలనీ క్రీడా కళాభిరుచిని పెంపొందించు కొనుటమవసరమనీ, రాష్ట్రఆటలపోటీలు జనవరి మూడవ వారములో జరుగగలవనీ అన్నారు.

కార్యదర్శిగా వ్యవహరిస్తున్న జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ శరభాచారి స్వాగత వచనాలు పలికారు.

సుమారు 200మంది ఈ ఆటలలో పాల్గొన్నారు.

అరండలుపేటలోని గంగామినాక్షీ సమేత శ్రీ సోమసుందరేశ్వర స్వామి వారి ఆలయములో, పంచామృత ద్రోత్సవాలుమహావైభవముగా జరిగినవి

లక్షతిల్వార్చనపూజలు, శతరుద్రాభిషేకము జరుపబడినవి. దేవాలయాలు వాని అవశ్యకత" అనే విషయము మీద శ్రీ కరుణశ్రీగారు, "హిందూమతం" మీద శ్రీ ప్రభాకర ఉమామహేశ్వర పండితులు వారు "శివకేశవ తత్వ నిరూపణ" అనే విషయం మీద శ్రీహనుమచ్ఛాస్త్రిగారలు మహోపన్యాసాలు గావించారు.

పాటకచ్చేరీలు, హరికథా కాలక్షేపాలు గూడా జరిగినవి. వేలాది భక్తులు ఈ మహోత్సవాలమ సందర్శించారు.

ప్లవ సం॥ మార్గశిర బ॥ ద్వాదశి. రా 12-11 అనూరాధ 5-34 ఉ వ 9-49 మొ: 11-24 వరకు (శాలివాహన శకము: 13-10-1883) 3-1-1962 బుధవారము

> "అవమానమునకుఁ దృప్తుండవు నమృతము ప్రాపినట్లు యంచిత సమ్మాన విధికి నుద్వేగముఁ బొందు విషంబునఁ బోలె శమరతుఁడు మునినాథా".
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

3 జనవరి 1962

బుధ వారము

దేశీయ వైద్య విధానాలలో పరిశోధనలు

—(o)—

కొద్ది రోజుల క్రిందట హైదరాబాద్ నగరములో సమావేశమయిన కేంద్ర ఆరోగ్య కౌన్సిల్ అలోపతి వైద్య విధానములో పట్టభద్రులైన వారికి దేశీయ వైద్య విధానములలో కూడ శిక్షణ నీయవలయునని ఒక సూచనను గావించిది. కేంద్ర ఆరోగ్య కౌన్సిల్ గావించిన సూచన ప్రకారము కేంద్ర ప్రభుత్వము వైద్య కళాశాలలలో దేశీయ వైద్య విధానాలను ప్రవేశపెట్టుటకు అవసరమయిన పథకమును గురించి ఆలోచించు చున్నట్లు తెలియుచున్నది. అత్యంతాధునికమైన అలోపతి వైద్య విధానములో పట్టభద్రులయిన వారికి దేశీయ వైద్య విధానములతో పరిచయము కలిగించుటకు జరుగుచున్న ప్రయత్నములు మిక్కిలి హర్షణీయమైనవి. కేంద్ర ఆరోగ్య కౌన్సిల్ కావించిన యీ సూచన వలన రెండు ముఖ్యమైన ఫలితాలు కలుగగలవని చెప్పవచ్చును; ఒక విధముగ దేశీయవైద్య విధానములు ఆధునికమైన పద్ధతులలో అభివృద్ధి చెందుటకు అవకాశము యేర్పడగలదు. రెండవది దేశీయ వైద్య విధానములకు ప్రోత్సాహము. అలోపతి వైద్యకళాశాలలలో దేశీయ వైద్యవిధానములను ప్రవేశ పెట్టుటవలన తప్పనిసరిగ దేశీయవైద్య విధానములలో కృషిజేయుచున్న వారికి తగినంత ప్రాముఖ్యత యేర్పడగలదు. దేశీయవైద్య విధానములో నిష్ణాతులైన వారు మాత్రమే అలోపతి వైద్యకళాశాలలలో పట్టభద్రులయిన వారి దేశీయ వైద్య విధానాలలో శిక్షణ నిచ్చుటకు అర్హులు కాగలరు.

దేశీయ వైద్యవిధానాలలో ఆధునిక పద్ధతులకు, పరిస్థితులకు అనుగుణముగ నిష్ణాతులైన వారిని తయారు చేయుట సామాన్యమైనవిషయముకాదు. ఇందుకు మరొక సమగ్రమైన పథకమునురూపొందించి అమలు పరచ వలసియుండును. దేశీయ వైద్య విధానాలను ఆధునిక శాస్త్రీయ రీతులలో అభివృద్ధి పరచుటకు, శాస్త్రీయ పద్ధతులలో పరిశోధనలు జేసి వానిని కళాశాలలలో బోధించుటకు అనుగుణముగ రూపొందించుటకు ప్రయత్నములు జరుగవలసియున్నది. వెనుకటి పద్ధతుల లోనే శ్లోకములనుకంఠపాఠము జేయించి దేశీయ వైద్యశాస్త్ర బోధనాపద్ధతి నేటికళాశాలలలో అనుసరించుట సాధ్యమయిన విషయముకాదు; అదిసరియైన పద్ధతి కూడా కాదని చెప్పవలెను. అందువలననే ఆధునిక పద్ధతులలో దేశీయ వైద్య విధానములను బోధించుటకు ఆయుర్వేద కళాశాలలలో కృషి జరుగుచున్నది. ఇప్పుడు కేంద్రప్రభుత్వ ఆలోచనలో నున్న పథకము సమగ్రస్వరూపమునుధరించి ఆచరణలోనికి వచ్చినయెడల ఆయుర్వేద వైద్యకళాశాలలను యింకను ఆధునికమైన పద్ధతులలో నడుపవలసియుండగలదు. ఎందుకనగా యీ ఆయుర్వేద కళాశాలలలో పట్ట భద్రులయిన వారే అలోపతి వైద్యకళాశాలలలో పట్టభద్రులయిన వారికి దేశీయ వైద్య విధానాలతో పరిచయము కలిగించగలరు. ఇది చాలా జాగ్రత్తగా, మెలకువతో చేయవలసిన కార్యము. దేశీయ వైద్య విధానాలలో సరియైన విజ్ఞానమును, ప్రాపీణ్యమును సంపాదించి నిష్ణాతులైన వారు మాత్రమే అలోపతి విద్యావిధానములో పట్టభద్రులయిన వారికి ఆయుర్వేద వైద్య విధానాలను సక్రమముగా బోధించగలరు. ఈ విషయమును దృష్టియందుంచుకొనియే మద్రాసు ప్రభుత్వము ఆధునిక శాస్త్రీయ పద్ధతులలో దేశీయ వైద్యకళాశాలను స్థాపించుటకు ప్రయత్నములు జరుపుచున్నది. మనదేశములోని యితర రాష్ట్రములలోని ముఖ్య పట్టణములలో కూడ ఆధునికమైన పద్ధతులలో దేశీయ వైద్య కళాశాలలను స్థాపించ వలసిన ఆవశ్యకత యెంతయో కలదు. కేంద్ర ప్రభుత్వ సహాయముతో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానీ నగరములోను యీ పథకము అమలు కాగలదని ఆశించుచున్నాము.

సరియైన పరిశోధన కొన్ని నూర్ల సంవత్సరాలనుండి స్తంభించి పోవుటవలనచే ఆయుర్వేద విజ్ఞానము క్షీణించినది. ఈ నాడు కొన్ని సంవత్సరముల నుండి జరిగిన నష్టమును తొలగించి సక్రమ పద్ధతులలో ఆయుర్వేద రంగమున పరిశోధనను ప్రోత్సహించ వలసియున్నది. ఈ ఆవశ్యకతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గమనించి ముందడుగు వేయవలసి యుండును. మనదేశ పరిస్థితులకు అనుగుణమైన అత్యంత ఉపయోగకరమైన ఆయుర్వేద వైద్య విధానమునకు సముచితమైన ప్రాధాన్యము లభించవలసి యుండును. ఈ మార్గమున జరుగు కృషి సర్వవిధాల ప్రశంసనీయమైనది.

అన్నిరాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

సోషలిస్టు నాయకుడు డా॥ లోహియా జోస్యం

వారణాసి, జనవరి 2

వచ్చే జనరల్ ఎన్నికల్లో అన్ని రాష్ట్రాలందు కాంగ్రెస్ నెగ్గుతుందనుటలో సందేహంలేదని సోషలిస్టునాయకుడు డా॥ రామమనోహర్ లోహియా నిన్నిచట అన్నారు.

సోషలిస్టుపార్టీ యేరాష్ట్రంలోనూ అధికారంలోకిరాదు. అయినా సమర్థవంతమైన ప్రతిపక్షాన్ని యేర్పాటు చేయుటకు సోషలిస్టుఅభ్యర్థులను గెలిపించాలని తానుకోరతానని చెప్పారు. సామ్యవాద వ్యవస్థ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడిస్తేనే సాధ్యమని శ్రీలోహియా అన్నారు.

గోవావిమోచనానికి భారత సైనికులుతీసుకున్న చర్యలను డా॥ లోహియా ప్రశంసించి సైనికులను అభినందించారు.

సింగిల్ పాయింట్ సేల్స్‌టాక్సు అఖిలపక్షనీయం

రాష్ట్ర గవర్నర్ పట్టణ వాణిజ్య మండలిలో ఉద్ఘాటన

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, జనవరి 2

ఆంధ్రదేశం పారిశ్రామికంగా వెనుకబడియుండలేదనీ, అలాంటి అభిప్రాయమంటూ ఉంటే దాన్ని సరిదిద్దుకోవాలనీ, ఉన్న వాస్తవాన్ని వాస్తవదృష్టితో పరిశీలించాలనీ, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన సచార్ ఇక్కడ భారత వాణిజ్య మండలి కార్యాలయంలో కేంద్ర ఉపరక్షణమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుచూ అన్నారు.

మండలి అధ్యక్షులు శ్రీ మద్దిసుదర్శనం గవర్నర్ గారికి వినతిపత్రాన్ని సమర్పించారు

మన ఆంధ్రప్రదేశ్ వ్యావసాయికంగా ఎంతో పురోగమనాన్ని సాధించిందనీ, కాని పారిశ్రామికంగా చాలా వెనుకబడి యున్నామనీ, ఈ దుస్థితిపోతేతప్ప ఆర్థికంగా చెప్పుకోదగిన అభివృద్ధిని మనరాష్ట్రం పొందలేదనీ, ఇది జరిగిననాడే వ్యక్తిగత ఆదాయం పెరుగుతుందనీ, కనుక పారిశ్రామిక కాఠ్యుదయం నిమిత్తం, పరిశ్రమలు పెట్టుకోదలచిన వారికి లైసెన్సులను త్వరగా యివ్వటం, ఆర్థిక సహాయం చేయటం జరుగాలనీ ఆ వినతిపత్రంలో పేర్కొనబడింది.

కావలసినంత చవుకగా, విద్యుచ్ఛక్తి లభ్యంకావాలనీ, వర్తకులకాన్ని పీడిస్తున్న అమ్మకంపన్ను వేయటంగానీ, దాన్ని అమలుజరపటంగానీ రాష్ట్రమంతా ఒకేతీరుగా ఉండాలనీ, మిగతా రాష్ట్రాలతో పాటు కలిసిమెలిసి పోతుండాలనీ, లేకపోతే రాష్ట్ర పురోగమనం సాధ్యంగాదనీ వినతిపత్రంలో వర్తకలోకం పేర్కొన్నది.

విద్యావిషయకంగా అతి వేగంతో బ్రహ్మాండమయిన పురోగమనాన్ని సాధిస్తున్న గుంటూరు జిల్లాలో ఒక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని కోరబడింది.

సెంట్రల్ ఎక్సయిజ్ పన్నువిధించబడిన వస్తువులమీద, సేల్సుటాక్సును తొలగించాలని అర్థించబడింది.

ఇంకను ఇతర విషయాలు గూడ వినతిపత్రంలో పేర్కొనబడినవి.

గవర్నర్ శ్రీ భీమసేన సచార్ మాట్లాడుచూ వర్తకులోకానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వాణిజ్యమండలులు చాలా శక్తివంతమయినవనీ, పన్నుల చెల్లింపు విషయంలో వస్తూన్న ఆరోపణలు పోవాలనీ, అందుకుగాను, అవి ప్రభుత్వం కలిసి ఒకచోట కూర్చొని, ప్రభుత్వానికి పన్నురూపేణా చెల్లించవలసింది తేల్చుకొని ఆ పైకాన్ని ఆ వాణిజ్యమండలియే వసూలుచేసి దాన్ని ప్రభుత్వానికి చెల్లిస్తే బాగుంటుందని ఒక సూచన గావించారు. వ్యక్తిగతంగా తాము సింగిల్ పాయింటు పన్నువిధింపు సమర్థిస్తామన్నారు.

ప్రభుత్వం దగ్గర ధనం ప్రజలు యిచ్చింపేనని, దాన్ని ప్రజలకయి ఖర్చుపెట్టకుండా అవతల పేరే దూరంగా అట్టిపెట్టి యుంచుటలేదనీ, ఒక ప్రిన్సిపాల్ యొక్క ఏజంటు ఏస్థితిలో ఉంటాడో, ప్రభుత్వమూ అదేస్థితిలో ఉన్నదని గవర్నర్ అన్నారు.

శ్రీ వి. మృత్యుంజయరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

గవర్నర్‌గారు ఇచటికి రాగానే జిల్లాకలెక్టర్ శ్రీ శ్రావణ్ కుమార్ వారిని అధికార, అనధికారులకు పరిచయం గావించారు. విమ్మట పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, ప్రజలు, ఆయా కార్యకలాపాల్లో తమ బాధ్యతను తాము నిర్వర్తించేటట్లు వారిని విద్యావంతులనుగా చేయాలనీ ఈ సందర్భంలో పత్రికలవారి కృషిఎంతయినాగలదనీ అన్నారు.

విమ్మట ఎన్. టి. సి. కంపెనీ, రీజినల్ కంట్రోల్ లేబొరేటరీ కార్యాలయాలను సందర్శించారు.

మధ్యాహ్నం జిల్లా పరిషత్తు వారు ఏర్పాటుగావించిన మహాసభలో ఉపన్యసిస్తూ రాష్ట్రగవర్నర్ జిల్లాపరిషత్తులు, సమితులపాత్ర మహోజ్వలమైనట్టిదనీ, ప్రజల్లో అభ్యుదయ కార్యక్రమాల సాధనపట్ల ఇవి గట్టిగా ఆసక్తినిబట్టే, వారు వహించే బాధ్యతనుబట్టే, గ్రామం, పంచాయతీ జిల్లా స్థాయిలలో అభివృద్ధిఏనేది సాధింపబడుతుందనీ, ప్రజలు తమ కర్తవ్యాన్ని తాము గుర్తించి, అధికార వికేంద్రీకరణను విజయవంతం చేయాలనీ అన్నారు.

ఏ అభివృద్ధియినా మన కృషి మీదనే ఆధారపడుతుందనీ, సుఖవంతమయిన కుటుంబాలను, సుఖవంతమయిన గ్రామాలను నిర్మించాలనే ఈ అధికార వికేంద్రీకరణసూత్రాన్ని అమలుజరుపటం జరుగుతున్నదనీ మనం బాగుపడటం లేదన్నా, మనం వెనుకపడి ఉన్నామన్నా అది మనలోపమే గాని ఇతరులది గాదనీ అయనఅన్నారు.

వియన్నాలోని భారత రాయబారి మిత్రా

హత్యచేయబడి ఉంటాడని అనుమానం

వియన్నా, జన 2

మూడువారాలక్రితం యిచటఅనుమానాస్పదంగా మరణించిన భారత రాయబారిమిత్రా కుమారుడు నిన్నటి వరకూ కనిపించలేదు. ఇట్టి పరిస్థితిలో రాయబారి హత్యచేయబడినాడను నమ్మకం దృఢమగుచున్నది.

ఇండియన్ ఛార్జిడి అఫేర్స్ అజయకుమార్ మిత్రా డిసెంబర్ 18 న మత్తుమందును అధికముగా సేవించిన ఫలితంగా మరణించాడు. సాధారణముగా మత్తు మందును అంత భారీ మోతాదులో యెవరూ తీసుకోలేరని శవపరీక్షచేసిన డాక్టర్లు అభిప్రాయపడినారు. డిసెంబర్ 12 నుండి ఆయన కుమారుడు కనిపించుటలేదు. మిత్రా మరణమునకు బంగారు దొంగవ్యాపారమునకు సంబంధమున్నట్లుగా భావించబడుచున్నది. దొంగబంగారువ్యాపారులను ఎందరినో భారత దేశములో అరెస్టుచేయుటకు మిత్రా తోడ్పడినారు.

డిసెంబర్ 12 న రాత్రివేళ ఆపరిచితులు మిత్రాను కలిశారు. కాని వారు కలిసినట్లు అక్కడ ఎట్టిచిహ్నాలు ఉండకుండాజాగ్రత్తపడినారు. ఆమరుదినమే మరో ఇద్దరు ఆయనతో కలియనుండగా భారత రాయబార కార్యాలయ సభ్యుని ఒకరిని ఆ సందర్భంగా తనతోటి రావాల్సిందిగా మిత్రా కోరారు. ఆయనే మిత్రాను అపాయకర పరిస్థితిలోచూసి డాక్టరుకు కబురు చేశారు. డిసెంబర్ 7 న మిత్రాను టెలిఫోన్‌పై కొందరు భయపెట్టగా ఆయన పోలీస్ రక్షణను కోరారట.

మిత్రాఅస్తికి వారసుడైన కుమారుడు భారత దేశంలో తల్లితోపాటు ఉంటుండేవాడు. సెలవులలో ఆతడు వియన్నాకు రావాల్సిఉండింది. కాని ఇంతవరకు అగుపించుటలేదు.

డొమినికన్ రిపబ్లిక్ కౌన్సిల్

జాక్విన్ బాగ్లైర్ అధ్యక్షతన ప్రమాణ స్వీకారం

సాంటోడోమింగో, జన 2

వచ్చే పదునాలుగుమాసాలు డొమినికన్ రిపబ్లిక్‌ను పాలించనున్న ఏగురు సభ్యులతో కూడిన కౌన్సిల్ నిన్న ప్రమాణ స్వీకారంచేసింది. కౌన్సిల్‌కు జాక్విన్ బాగ్లైర్ అధ్యక్షులు. ఈ కౌన్సిల్ 1963 ఫిబ్రవరి 27 వరకు పరిపాలన, శాసన అధికారాలను కల్గి ఉంటుంది. ఈ సంవత్సరం డిసెంబర్‌లో ఎన్నికలు జరిగినతరువాత ఏర్పడు ప్రభుత్వానికి 1963 ఫిబ్రవరిలో అధికారం దత్తం చేయబడుతుంది.

డామన్‌లో స్వాతంత్ర్య వేడుకలు

డామన్, జన 2

పోర్చుగీసు పాలన నుండి విముక్తి పొందిన డామన్‌ప్రజలు నిన్న నూతన వత్సర దినవస సందర్భంగా ఉత్సవవేడుకలు జరిపారు. ప్రజలు ఊరేగింపుగా తిరుగుతూ "భారత్ మాతాకీ జై", "ఆజాద్ డామన్ జిందాబాద్", "మహాత్మా గాంధీకి జై" నినాదాలు చేశారు.

డామన్ సివిల్ అడ్మినిస్ట్రేటర్ సైనికాధికారులు ఈ వేడుకలలో పాల్గొన్నారు.

.....

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు

రాజీనామా వార్త ఖండన

ఇందోర్, జనవరి 2

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తాను రాజీనామాయిచ్చినట్లు ప్రకటితమైన వార్తలను శ్రీ మూల్‌చంద్ దేశ్‌లేహరా నిన్నిచట ఖండించారు.

కాంగ్రెస్‌లో విభేదాలను తొలగించి రానున్న ఎన్నికల్లో ఆ మోఘ విజయాన్ని చేకూర్చు సమర్థతగల ఉత్సాహులెవరైనా అధ్యక్షస్థానాన్ని స్వీకరిస్తే తాను రాజీనామా యివ్వడానికిసిద్ధమేనని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యనిర్వాహ వర్గంలో సూచనప్రాయంగా అన్న మాటలకు తాను రాజీనామానే యిచ్చినట్లు ప్రకటించుట జరిగిందని అయన చెప్పారు.

మనహృదయాలనే భూములను దయా దాక్షిణ్యాలు, సేవాభావం, దేశభక్తి, సహృదయతా అనే నీటిలో సాగుచేయాలని, ఈపని జరుగనిదే దేశానికి మోక్షంలేదని గవర్నర్ అన్నారు.

ఆయన ఇంకనూ అనేకవిషయాలపై ప్రసంగించారు.

అనంతరం గవర్నర్ బార్‌రూమ్‌కు వెళ్ళి అచ్చట లాయర్ల సభలో ఉపన్యసించారు.

గతనెల 31వతేదినాటి గవర్నర్ కార్యక్రమం పరిసమాప్తమయింది.

విభేదాలను విస్మరించి సంస్థ విజయానికి కృషి చేయండి

సికింద్రాబాద్ కాంగ్రెసు కార్యకర్తల సభలో శ్రీ మురార్జీ హితవు

హైదరాబాద్, జన 2

కాంగ్రెసువాదులు తమవిభేదాలకు పూర్తిగా స్వస్తి చెప్పాలనీ, కనీసం ఎన్నికలయ్యేవరకు అయినా విభేదాలను విస్మరించి పార్టీ విజయాన్ని సాధించాలనీ కేంద్రార్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి కోరారు.

నేడిచట సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెసు ఆధ్వర్యమున యేర్పాటు చేయబడిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ ప్రజలలోఉన్నవర్గతత్వమే పార్టీలో కనిపిస్తున్నదనీ, యీ తత్వం ఈ నాటిది కాదనీ, అనైక్యత మనకొక అలవాటయిందనీ, అనైక్యత వలననే దేశం పరపాలనకు లోనుకావాల్సి వచ్చిందనీ, కాంగ్రెసువాదులు భేదాలను విస్మరించుకున్న ప్రజలలో ఐక్యతను సాధించలేరని కనుకనే కాంగ్రెస్ వాదులు భేదాలనువిడిచి సంస్థ అభివృద్ధికి దోహదంచేయాలనీ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య సభకు అధ్యక్షత వహించారు. ఎన్నికల ప్రచారోద్యమంలో కాంగ్రెసువారు యేమి చేయాలో, యేమిచేయగూడదో మురార్జీ వివరించారు. ఎన్నికల ప్రచారోద్యమము ఉన్నతస్థాయిలో నడవాలి. ఎన్నికలు సమరసంగా నిర్వహింపబడుటకు హుందాతనం, క్రమశిక్షణ అవసరమనీ శాంతికి భంగము కలిగించి ఎన్నికల వాతావరణాన్ని కలుషితం చేయు పనులకు కాంగ్రెసువారు దిగకూడదనీ శ్రీ దేశాయి చెప్పారు. ప్రచారసందర్భంగా గాంధేయ బోధనలను జ్ఞప్తియందుంచుకోవాలని, తమపార్టీసిద్ధాంతాలను, కార్యక్రమాలను వివరిస్తూ యితరపార్టీల విధానాలను విమర్శించుటలో వాటి విధానాలను విమర్శించాలి గాని, వ్యక్తిగత దూషణలకు దిగగూడదనీ ఆయన చెప్పారు. ఎన్నికల సమావేశాలలో యితర పార్టీలు కాంగ్రెసును దూయబట్టిన కాంగ్రెస్ వాదులు ఆగ్రహంచెందక సహనం ప్రదర్శించాలని శ్రీ మురార్జీ కోరారు.

"కాంగ్రెసువారు ప్రతి ఓటరుతో సంబంధం కలిగించుకోవాలి. అందుకై ప్రతి పోలింగు స్టేషనులో 8 లేక 10 మందితో కూడిన ఒకకమిటీ ఉండాలి. కమిటీలోని ప్రతిసభ్యుడు ఇంటింటికీ తిరిగి ఓటర్లకు కాంగ్రెసు విధానాలను బోధించాలి. ఈవిధానంద్వివిధప్రయోజనకారి కాగలదు. ఒక విధంగా ఓటరుతో సంబంధం కలిగించుకున్నవారు అవుతారు. ఇంకోవిధంగా ఇట్టి సంబంధము కాంగ్రెసువారికి విషయ జ్ఞానాన్ని కలిగిస్తుంది" అని శ్రీ దేశాయి చెప్పారు.

కాంగ్రెసు అభ్యర్థుల ఎంపికను ప్రస్తావించి అందరికి టికెట్లుఇచ్చుటకు వీలుపడదుకనుక ఎందరో అర్హత కలిగినవారు టికెట్లు పొందకుండుట సహజమే. అభ్యర్థులనిర్ణయం జరిగిన తరువాత అందరూ కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికై పాటు పడాలని శ్రీ దేశాయి కోరారు. ఎన్నికలలో వ్యతిరేకించుట వ్యక్తిగతమయినవ్యతిరేకం కాక సంస్థాగత వ్యతిరేకత అవుతుందను విషయం మరువగూడదని ఆయన చెప్పారు.

కాంగ్రెసు కార్యకర్తలు కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను, ఇతర పార్టీల ప్రణాళికలను క్షుణంగా గ్రహించాలని శ్రీ దేశాయి సూచించారు.

సమితిలో పాక్ కాశ్మీర్ సమస్యను లేవనెత్తుట

వ్యర్థప్రయత్నమే కాగలదని బక్షీ గులాం ప్రకటన

జమ్మూ, జనవరి 2

ఈమధ్య కొన్ని పశ్చిమ దేశాలు భారత దేశంపట్ల తోపాన్ని ప్రకటించినందుం అవకాశాన్ని వినియోగించుకొను ఉద్దేశముతో పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను ఐక్యరాజ్య సమితిలో తింగి లేవనెత్తుటకు యత్నించు చున్నదని, కాని అట్టి ప్రయత్నాలన్నీ వ్యర్థము కాగలవని, పాకిస్తాన్ దురాక్రమణ భూభాగంనుండి వైదొలగుటే అన్నిటికన్నా మంచిపద్ధతని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ పూంచ్ బహిరంగసభలో అన్నారు.

భారతదేశం తన స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనుటకు కావలసిన శక్తిని కలిగియున్నది. స్వాతంత్ర్యానికి భంగకరంగా యెట్టి ప్రయత్నం జరిగినా ప్రతిఘటించుట తప్పదని ఆయన అన్నారు.

కాంగోలో ఉపయోగించుటకు మార్టార్ బాంబులు

బ్రిటన్‌నుండి కొనుటకు సమితి నిర్ణయం

న్యూయార్కు, జనవరి 2

కాంగోలో ఉపయోగించునిమిత్తం బ్రిటన్ సరఫరా చేయుటకంగీకరించిన మార్టార్ బాంబులను సమితి ఖరీదు చేయగలదని సమితి అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈ బాంబులు ఒక బ్రిటన్ ఆయుధంలో ప్రయోగించుటకు అవసరమని, కనుక కొంతకాలం క్రితం బ్రిటన్ వాటిని సరఫరా చేయాల్సిందిగా కోరబడిందని కూడ వెల్లడించబడింది.

అడయార్ గ్రంథాలయం

'అసామాన్య పాండిత్యనిలయం' అని రెంజో పెజీన్ అభిభాషణ

మద్రాసు, జన 2

అడయార్ గ్రంథాలయం పరిశోధనా కేంద్రం అంతర్జాతీయ ప్రాచ్య విశ్వకళా పరిషత్తు హోదాకు పెరుగుతుందని మద్రాసులోని అమెరికా సమాచార కార్యాలయం డైరెక్టర్ రెంజోపెజీన్ ఆశాభావం వెల్లడించారు. డిసెంబర్ 29 న ఈ గ్రంథాలయము 75 వ వార్షికోత్సవంలో శ్రీ పెజీన్ ప్రసంగిస్తూ ఇది ఒక "అసామాన్యమైన పాండిత్య నిలయం" అనీ "పాండితీ ప్రకర్షలో పరిశోధనలో నిజమయిన అంతర్జాతీయ మహా నిలయాలలో ఒకటి" అనీ ప్రస్తుతించారు.

ఈ గ్రంథాలయ స్థాపకుడయిన అమెరికన్ కర్నల్ హెన్రీస్టీల్ ఆల్కాట్‌కు జోహారులర్పిస్తూ "ప్రాక్పశ్చిమ భావసమన్వయానికి దారిపే మహత్తర కృషిలో కర్నల్ ఆల్కాట్ జాతీయ రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించాడు. ప్రాచ్య సారస్వత పునరుద్ధరణకు ప్రజలలో నిజమయిన పండితుని గౌరవప్రపత్తులను పునరుద్ధరించటానికి ఆసియా యువతరంలో నైతిక దృక్పథాన్ని ఆధ్యాత్మిక చింతనను ప్రేరేపించడానికి, ప్రాక్పశ్చిమ మేధావుల మధ్య పరస్పరాభిమానాన్ని సుస్థితం చేయటానికి కర్నల్ ఆల్కాట్ ఈగ్రంథాలయాన్ని సృష్టించాడు. ఈ సృష్టిలో ఆయన దృష్టి సంయమనం వ్యక్తమయింది" అన్నారు.

ఈగ్రంథాలయాన్నిస్థాపించటంలో కర్నల్ ఆల్కాట్ అమెరికన్ల చిర సంప్రదాయాలనుపాటించాడు అన్నారాయన. ఈ గ్రంథాలయంలోని పుస్తకాలు, వ్రాతప్రతులు అధికభాగము తన ప్రపంచ యాత్రలో స్వయంగా సేకరించబడినట్టివి. వ్యక్తులు సేకరణ ద్వారా ఏర్పడిన గ్రంథాలయాలు అనేకంప్రజా సంస్థలైనవి అని చెప్పారు శ్రీ పెజీన్.

అడయారు గ్రంథాలయం, పరిశోధన కేంద్రం క్రమాభివృద్ధి చెంది నిజమైనఅంతర్జాతీయపాండిత్య, సాంస్కృతిక కేంద్రాలుగా రూపొందినవిఅన్నారాయన. ఈ సంస్థలలో అనేక దేశాల ప్రముఖులకు సంబంధం ఉన్నది. ఇందులోని అమూల్యమైన అరుదైన వ్రాతప్రతులు-ముఖ్యంగా ఆసియాదేశాలకు సంబంధించినవి-ప్రపంచ ప్రసిద్ధి గాంచినట్టివి అన్నారు.

"ఈ అసామాన్య పాండిత్యనిలయం అభివృద్ధికి కారణ భూతులైన వారందరిని అభినందిస్తున్నాను. ఇది భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రాచ్యవిశ్వకళా పరిషత్తు ప్రతిపత్తిని సంతరించుకోగలదని ఆశిస్తున్నాను" అని శ్రీ పెజీన్ వక్కాణించారు.

భద్రతా మండలిలో ఘానాకు స్థానం

అధ్యక్షతకు సర్ పాట్రిక్ డీన్ ఎన్నిక

న్యూయార్క్, జన 2

భద్రతా మండలి సభ్యదేశంగా సిలోన్‌కు స్థానే ఘానా యెన్నుకోబడింది, ఈక్వెడార్. తుర్కీ దేశాలు యింతవరకు ఆక్ర

నాట్యశాస్త్రజ్ఞానము: నేటి నాట్యములు

[9]

ఇంతకుముందు భారతీయ నాట్య స్వరూపము సూత్రప్రాయముగ పరిచయము చేయబడినది. ఇకను నేటి విషయమై అనుకొనుచున్నాము.

నేడు భారతవర్షమున (1) మణిపురి (2) కథకలి (3) భరతనాట్యము (4) కూచిపూడిఅను నాలుగు పేర్లతో నాట్యమును వ్యవహరించుకొనుచున్నారు. వీనిలో భరతనాట్యము మదరాసు రాష్ట్రమునను, కూచిపూడి నాట్యము ఆంధ్రరాష్ట్రమునను విశేషప్రచారములో నున్నవి. పైవారందరును తమది భరతమని నిండ్రదాయమే ననుచున్నారు. కాని ఈ నాలుగు విధములగు నాట్యములలోను ఒకదాని కొకటి సంబంధము లేకయున్నవి. వీరిలో కొందరు నాట్యము వేరు, అభినయము వేరు అని సెలవిచ్చుచున్నారు. నాట్యము విజృంభయైనదని, అభినయము విలువలేనిదని వీరి అభిప్రాయము. అభినయము దేవదాసీలదని వీరనుచున్నారు. నాట్యము వీరిదైనట్లు అనుకొనుచున్నారు, అట్లనుటకు వీరెవరో, ఏతెగకు చెందినవారో తెలుపజాలకున్నారు. ఇట్టివారే అభినయములేని నాట్యమును ప్రదర్శించలేకలోవుచున్నారు. పదార్థములేని రూప, గుణములకువలె అభినయము లేని నాట్యము ఉండదని తెలియజాలకున్నారు.

లోగడ వ్యాసములలో నాట్యస్వరూప నిరూపణము చేయబడినది. అందు పైనాలుగు రీతుల నాట్యవేత్తలును తమ తమ ప్రణాళికలను సరిచూచుకొనిన గుణదోషములు విశదము కాగలవు. అప్పుడు భరతముని సంప్రదాయమునకు ఎవరెవరెంతటి దూరమున గలరో విశదము కాగలదు. పై నాట్యరీతులలో కూచిపూడి నాట్యము ఆంధ్ర నాట్యమైయున్నది.

కూచిపూడి నాట్యము

కూచిపూడి నాట్యమను పేరు ఇటీవల వరకు వ్యవహారములో లేకుండెను. ఇతర సంప్రదాయములవారు తమ ప్రత్యేకతకొరకు వేరు వేరు నామములకు నాట్యమను పదమును కలిపి వ్యవహరించుకొనుటకు ప్రారంభించిరి గాన అటుల జేయకలోవుట గొప్పదనమునకు లోటు గాబోలునని తలంచిన వారై కూచిపూడి వారు కూడ కూచిపూడి నాట్యమని, కూచిపూడి భరతనాట్యమని వ్యవహరించుకొనుటకు ప్రారంభించిరి. మొదటి నుండియు కూచిపూడి భాగవతులను ప్రతీతి కలదు. కాని కూచిపూడి నాట్యమని ఎవరును అనుకొనలేదు.

ఏకపాత్ర నాట్యము, గొల్లకలాపము, భామ కలాపము, ప్రహ్లాద నాటకము, గయోపాఖ్యానము, రామ నాటకము, శశిరేఖా పరిణయము, ఉషా పరిణయము మొదలయిన వీధి నాటకములు, పగటి వేషములు మొదలయినవి కూచిపూడి వారి ప్రదర్శనములైయున్నవి. నాట్యమనునది వీరి ప్రదర్శనములలో ఒక భాగమైయుండెను. వీంలో పండితులు, కవులు, గాయకులు కూడా ఉంటూవచ్చిరి. నాట్య విద్యతోపాటు మంత్ర శాస్త్రము గూడ వీరికి యింటి విద్యయైయుండెను. ఇత్యాది విద్యలన్నిటి యందును పాండిత్యము గల వారు కూచిపూడియందు ఎందరో ఉంటూవచ్చిరి.

కూచిపూడిలో గొప్పపేరును సంపాదించిన విద్వాంసులలో కీ॥శే॥ వెంకటి వెంకటనారాయణగారు చివరవారు. వీరు కీర్తిశేషులైన తరువాత వెంపటి సుబ్బారావు, వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రిగార్ల పేర్లు తెలియవచ్చినవి. చివరరోజులలో వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రిగారిని మాత్రము కొందరు గుర్తించిరి.

పూర్వము కూచిపూడి భాగవతులలో పండితులైన నాట్యవేత్తలే విశేషముగ నుండుటచేత వారి నాట్యాదులు సర్వ సమృద్ధములుగ నుండెడివి. సభాముఖమున అప్పటి కప్పుడు పండితులచే కోరబడిన వానిని కడు సమర్థతతో దోషరహితముగ ప్రదర్శించుచుండిరి. ఎంతటి పరీక్షలకైనను లొంగని వారుగ నుండిరి.

కూచిపూడి వారికి పూర్వమందు గూడ ఆనాటి నుండియు ఆంధ్ర దేశమున అట్టి మహా పండితులు ఇంచుమించు ప్రతి గ్రామమునను ఉండెడివారు. వారిలో స్త్రీలు, పురుషులు గూడ ఉండిరి. ఆ పరంపరలోని వారే ఇటీవలవరకు గూడ ఆంధ్ర దేశమున అచ్చటచ్చటను ఉండిరి. గుంటూరు జిల్లాలోని చోడాయపాలెము, కృష్ణా జిల్లాలోని నంగిగడ్డ అను గ్రామములలో నాట్యవిద్య యందు ప్రవేశము గలవారు శతాధికములుగ నుండిరి. చోడాయపాలెములో చిన్న రాణియను నర్తకియుండెను. ఆమె కు సంస్కృతాంధ్రములలో మంచి పాండిత్యము గలదు. ఆమె నాట్య ప్రదర్శనమును పండితులు గొప్పగా ప్రశంసించుచుండెడివారు. రేపల్లెశాలూకా ధూళిపూడి గ్రామములో నుండిన మహాంకాళి వారు ఆ ప్రాంతమున నాట్య విద్యను నేర్చుకొను వారందరికిని గురువులుగా నుండిరి. వారిలో మహాంకాళి సీతయ్యగారు చాలా గట్టి పండితులు. ఒంగోలు శాలూకాలో అద్దంకికి సమీపమున తమ్మవరం అను గ్రామము కలదు అచ్చట తమ్మవరపు వేంకటస్వామి మేళం ఉండెడిది. తమ్మవరపు వెంకటస్వామి ఉద్దండుడు అని అనుకొనుచుండెడివారు. భాగవతము నందలి ఒక పద్యమునకు నాలుగర్థములను చెప్పగల సమర్థుడని అతనిని పండితులు ప్రశంసించెడివారు. అరోజులలో కూచిపూడి వారుకూడ వెంకటస్వామి చాలా సమర్థుడని మెచ్చుకొనెడివారు. ఇటులనే బాపట్లలో సిద్ధాబత్తుల రాఘవులు అని ఒకరుండిరి. ఈ విధముగ ప్రతి జిల్లా యందును ఎందరో ప్రముఖులుండియుండిరి. వారిలో అనేకులు కూచిపూడివారి ప్రశంసలకు పాత్రులగుచుండిరి. ఆయా విద్వాంసుల వంశపరంపరలోగాని, శిష్య పరంపరలోగాని ఈనాటికిని అచ్చటచ్చట ఏకొందరో లేకపోలేదు. తగిన అవకాశములు లేకపోవుటచేత అందరికిని తెలియబడక యుండిరి. వీరందరును భరత నందికేశ్వరాదుల సంప్రదాయములనే అనాది నుండియు అనుసరించుచున్నారు. దీనినిబట్టి ఆంధ్రదేశమున గల నాట్యవేత్తల అందరిది ఒకటే సంప్రదాయమని తెలియనగు.

ఇట్టి సందర్భములో ఒకటే సంప్రదాయమునగల కూచిపూడి వారి నాట్యమును ఆంధ్రమునగల మిగతా వారినుండి వేరుజేసి కూచిపూడి నాట్యమని ప్రత్యేకముగ వ్యవహరించెయెడల మిగతా ప్రదేశములందుండు వారి నాట్యమునకు మరొక పేరును నిర్ణయించవలసి వచ్చును. అప్పుడు భారతవర్షమున వీరికి అయిదవ స్థానము లభించగలదు. ఏమియు భేదములేని ఒక సంప్రదాయమునే గ్రామ భేదము చేతను రెండుగా వ్యవహరించుటకు అంగీకరించితిమేని ప్రతివారును తమ ప్రత్యేకత కొరకు ఒక్కొక్క పేరుతో నూతన వ్యవహారమును ప్రారంభించెదరు. ఆ భేదముగా నున్న దానిని అనేక పేర్లతో వ్యవహరించుటయు సమంజసముగా నుండదు. ఇట్టిది "ఆంధ్రానామనేకత్వం" అను దానిని నిరూపించును.

ఇత్యాది కారణములవలన ఆంధ్రులందరికిని వర్తించునటుల ఆంధ్రనాట్యమని అందరును ఒకపేరుతోనే వ్యవహరించుకొనుట యుక్తముగా నుండును. భారతదేశ మంతటికిని వర్తించునటుల నాట్యవిద్య చెప్పబడినది గాన ఆంధ్ర నాట్య మనుటకంటెను భరతనాట్యమనుట యుక్తము కాదాయను ఆలోచన కలుగవచ్చును. చాలా మంచిదే కాని దీనికి ఒక అనర్థకము వచ్చినది భారతదేశమంతటను ఒక మార్గమునే అనుసరించిన ఇటులచేయదగును. వివిధ రీతులలో నుండిన నాట్యములందలి దోషములను తొలగించుకొని అందరును భరత నందికేశ్వరాదుల సంప్రదాయములనే అనుసరించుచో అటుల జేయవచ్చును.

నేడు భరత నాట్యమనునది ఒక పద్ధతియందు రూఢియైపోయినది. నేటి భరత నాట్యమునకు అలరిపు - జతిస్వరం, శబ్దం, వర్ణం, పదం, తిల్లానా అనునవి మాత్రమే ప్రదర్శనమునకు గీతము లగుచున్నవి. వీటితోనే ధర్మ, కామార్థ, మోక్షములను సాధింపదగునని నేటి భరత నాట్యవేత్తలనుచున్నారు. కాని మనకది సరిపోదు. మనము భరతముని ప్రోక్తమైన భరత నాట్యమునే అనుసరించవలసియున్నది. ఆంధ్ర నాట్యమందు గల విశేషమును భరత, శార్ఙ్గదేవాదులు తమ గ్రంథములందు నిరూపించియే యున్నారు. ఆంధ్రుల నాట్యము కైశికవృత్తియందు సర్వరసమృద్ధమై యుండునని భరతముని చెప్పెను ఈ విషయములు లోగా నాట్య స్వరూప నిరూపణమునందు చెప్పబడినవి.

ఆంధ్ర సంప్రదాయమున నర్తకి స్వయముగా గానము చేయగలుగును ఇందు వాచికమే ప్రధానము. వేషము సంప్రదాయ సిద్ధమైనదిగా నుండును. నాట్యోపకరణములు సశాస్త్రీయములుగ నుండును. ప్రాచీన సమసరించి వేషము ధరింపబడును. ఆంధ్ర నర్తకి సాహిత్య జ్ఞానము ఉండవలయును. నియమము గలదు. కేవల అ[illegible]ములు ఇందు పనిజేయజా[illegible] సాత్విక భావములు సహజములగ[illegible] నుండవలయును. నర్తకి స్వతంత్రమైన జ్ఞానము ఉండవలయును. నాట్యవిద్య యందు పరమాళువు వంటి జ్ఞానము గలిగి విద్వత్సభలందు సర్వతోముఖమైన తన ప్రతిభను నిరూపించుకొనుటయే పాండిత్యమగుచున్నది. నేర్చినదానిని మాత్రమే పాఠమును వల్లించినటుల ప్రదర్శించగూడదు. సభాముఖమున అప్పటికప్పుడు పండితులచే కోరబడిన కీర్తనను విద్యముతో ప్రస్తార క్రమమున నాట్యము చేయవలసి యుండును. ఇత్యాదులు ఆంధ్ర నాట్యము నందలి ప్రత్యేకతను నిరూపించునట్టివై యున్నవి. ఇంకను కూచిపూడి వారిని గురించి కొంచెము అనుకొనవలసి యున్నది.

కూచిపూడివారు

తరతరములనుండి యువంట జీర్ణించినదగుటచేత కూచిపూడి భాగవతులకు నాట్యవిద్య మాతృగర్భము నుండియే ప్రారంభమైన దనవలెను, వారి ప్రదర్శనములు సహజమైన పాండిత్యంతో కూడినవిగా నుండును. వేషమును ధరించుటలోగాని, భావమును ఒప్పించుటలోగాని వీరు ఘనులు. ఏకపాత్ర నాట్య ప్రదర్శనముతో నాట్యవిద్య పూర్తి కానేరదు. మంచి ప్రణాళికతో చేయబడిన ఏకపాత్ర నాట్య ప్రదర్శనమైనను మొత్తము నాట్యవిద్యయందు అది లేశమాత్రమే కాగలదు. కూచిపూడి వారిది సమగ్రమైన పాండిత్యమగుటచేత అందొక భాగమును సూచించునట్టి నాట్యమను పేరునుమాత్రమే ప్రత్యేకముగ వ్యవహరించు కొనవలసిన యవసరము వారికికలుగలేదు. అందువలననే వారు కూచిపూడి భాగవతులమని చెప్పుకొనుచుండిరి. భారతీయ సంప్రదాయమున ప్రదర్శకులలో భాగవతులకే గొప్ప గౌరవ మర్యాదలు కలవు పాశ్చాత్య నాగరకతకు అలవాటు పడినవారికి పదము మోటుగాకనుపించిన కనుపించవచ్చును.

పూర్వము కూచిపూడివారు అన్ని సంస్థానములకును వెళ్ళి యుండిరి. వారు పండితులు, కవులుగూడ నగుటచేత ప్రభువులసమక్షమున జేయునట్టి నాట్యప్రదర్శనములయందు ఆప్రభువు లనుగురించి స్తుతివాక్యములతోకూడిన గీతమును అప్పటికప్పుడే కల్పించి నాట్యమున మేళవించి ప్రదర్శించుచుండిరి, ఈ విధముగ దాదాపు తిమ్మేంద్ర కుమారుడైన పెదవేంకటేంద్రునిగురించి కూచిపూడివారు నాట్యమందు ప్రదర్శించిన గీతము ఒకటి మచ్చునకు ఉదాహరింపబడుచున్నది.

ఉదాహరణము

రాగ

దామెర తిమ్మేంద్రకు
మారు। శతకోటిమన్మథాకారు। భాసురభుజబలరణశూరు। నారీ జనమానసచోరు। మహామ్మేరు సమానధీరు। కవిజనపోషకమందారు। పరరాజశతృసంహారు। భరతశాస్త్ర నిధినీవేరు। పెదవేంకటేంద్రహంవీరు। సరసతగలదొరనీవేరు। ఇదివేళరు। చలమేలరు।
మదిబూనరు॥ నీదానరు॥
నన్నేలరు॥ దానరాధేయ॥
రాజాబహద్దూర్॥ శశాస్సలాం॥

ఇందలిసలాం తురుష్కులు నేర్పినట్టిది ఆనాడు సలాంలేనిచో పుట్టగతులేయుండెడివికావు. ఆ నాటి నుండియు పాతుకొనిపోయిన యిట్టి మర్యాదలను కొన్నిటిని మనము సవరించుకొనవలసి యున్నది.

కూచిపూడివారు పై విధముగా నానారాజ సందర్శనము సందర్భమున చెప్పబడినవిచాలగలవు. మూడు తరములక్రిందట కూచిపూడి వారైన హరిరామయ్యగారనువారు మైసూరు ఆస్థాన విద్వాంసులుగ నుండిరట. దక్షిణ (తమిళ) దేశమునగల మేలటూరు అను గ్రామమునకు కొన్ని తరములక్రిందట వెళ్ళి నివాస మేర్పరచుకొని ఆదేశమున నాట్య విద్యను వ్యాపింపజేసిరి.

కూచిపూడి నుంచి చల్లావారు కొన్నితరములక్రిందట కర్నూలుజిల్లా పత్తికొండ తాలూకాలోని కప్పట్రాళ్ళకు వెళ్ళినవిమ్మట దానికి సమీపమునగల పెద్దకోట కొండ యందు స్థిరపడిరి. వారికికోటకొండ భాగవతులనుప్రతీతిగలదు. చల్లాపద్మనాభయ్య, లక్ష్మయ్యగార్లు స్త్రీ వేషములను ధరించి భాగవతకథలను ఇటీవలివరకు ప్రదర్శించుచుండిరి. వీరు భాగవతులమని యే చెప్పుకొనుచున్నారు. వీరిలోలక్ష్మయ్యగారునాట్యవిద్యయందుచాలాగట్టివారు వీరు కీర్తిశేషులై ఒక సంవత్సరమైనది. వీరి పూర్వులు అనేకసంస్థానములలో ఈనాములను సంపాదించిరి. వీరికి గద్వాల సంస్థానమున ఈనాములు నేటికిగలవు. ఈ విధమున కూచిపూడివారికి దేశ దేశములలోను నాట్య విద్యయందు అగ్రస్థానములభించియుండెను.

ఈనాడు కూచిపూడియందు అంతటివారు ఉన్నారా? లేరా? యనుటకుగాదు. నాట్య విద్యయందు పాండిత్యమున నెట్టిదియో, పూర్వము [illegible] ఎవరెంతటి కృషి జేసి[illegible] విశదపర్చుటకే చెప్పబడి[illegible] ఈనాడు కూచిపూడియందు [illegible]టివారుండినదియు కూచిపూడి వారే తెలుపగలరు, వారి వ్యాసములు, ప్రదర్శనములు వారి పాండిత్యమును వెల్లడించ గలవు. వారి ప్రదర్శనములను దర్శించుచునే యున్నారు గాన ప్రత్యేకముగ వివరించుటలేదు.

వయోజన ఓటింగు హక్కు

ప్రాచీన భారత దేశంలో రిపబ్లికన్ ప్రభుత్వాలు అనేక ప్రాంతాలలోవున్న సంగతి అనేకమందికి తెలిసి వుండకపోవచ్చు. బౌద్ధ సాహిత్యములో అందుకుసంబంధించిన నిరూపణలనేకం వున్నాయి. గ్రీకులు వదలి వెళ్ళిన పత్రాలలో అట్టి పాలక వ్యవస్థల ప్రస్తావనలున్నాయి.

ఆ రిపబ్లిక్‌లలో కొన్నింటిలో వయోజన పురుషులందరికీ ఓటింగు హక్కు వుండేది. ప్రజాసభలలో వారు పాల్గొనేవారు.

ప్రజాప్రతినిధుల సభకు, రాష్ట్ర శాసనసభలకూ ఎన్నికలు వయోజన ఓటింగు పద్ధతిపై జరుగుతాయి. భారతదేశ పౌరుడైన ప్రతివ్యక్తి అందుకోసం నిర్ణయించిన తేదీకి 21 సంవత్సరాల వయస్సు పూర్తి చేసి వుండి, రాజ్యాంగం మేరకుగాని ఆయా రాష్ట్ర శాసనసభలు చేసిన నిబంధనల మేరకు ఇతర అనర్హతలు-నివాసార్హత, మానసిక లోపాలు, నేరాలు, లంచగొండితనము లేకుండా వుంటే అట్టి ఎన్నికలకు ఓటరుగా నమోదుచేసుకోవచ్చును—భారత రాజ్యాంగం.

జనాభా పెరిగినకొద్దీ సాంఘిక వ్యవస్థ క్లిష్టతరమైన కొలది పౌరులందరూ ఒకచోట సమావేశంకావడం కష్టం. అందువల్ల అందరికీ ప్రాతినిధ్యం గల స్వల్ప సంఖ్యాకులసభ దానిస్థానములో అవసరమైనది. హిందూరాజ్య పాలన చరిత్రలో ఎన్నికలు, రిఫరెండంలు, ఓటింగుహక్కు, బ్యాలటు పత్రాలను గురించిన ప్రస్తావనలు పుష్కలంగా వున్నాయి.

కొన్ని రిపబ్లికులలో ఎన్నికలు కుటుంబ ప్రాతిపదికపై జరిగేవి. మరి కొన్నింటిలో కుటుంబంలోని పురుషులందరికీ అనర్హులైతే తప్ప ఓటుచేసే హక్కు వుండేది. విదేశీయులుకూడా యీ హక్కును పొందవచ్చు.

ఓటరు "ఛాందా" అనేవారుఅంటే అభిప్రాయ ప్రకటన అని అర్థం. ఒక వ్యక్తి ఓటుద్వారా స్వేచ్ఛగా తన అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నాడన్నమాట. ప్రజాసభ సమావేశానికి అందరు హాజరుకావడం సాధ్యం కానందున ఓట్లను సేకరించే పద్ధతి వుండేది. బహురంగులుగల ఓటింగు టిక్కెట్లు "పాలకలు" వుండేవి. ప్రజాసభలో రహస్య అభిప్రాయం తీసుకోవడం అవసరమైనప్పుడు సభ్యులకు వాటిని ఇచ్చేవారు. ప్రజాసభకు చెందిన ఒక ప్రత్యేకోద్యోగి "పాలకగ్రాహక్" వాటిని లెక్కించేవాడు. ఓట్లు లెక్కపెట్టడం ఆయన విధి.

పెద్ద సామ్రాజ్యాలు, రిపబ్లికన్ రాజ్యాలను కబళించిన తర్వాతకూడా గ్రామాలలో పంచాయితీ పరిపాలన చాలవరకూ కొనసాగింది. ముస్లిం పరిపాలనలో కూడా ప్రజాసంస్థల ద్వారా పరిపాలన సాగింది. బ్రిటిషు పరిపాలన మొదలవడంతో రెవిన్యూ, జ్యూడీషియల్, న్యాయవ్యవహారాలను గ్రామాలనుంచి లాగివేసి కేంద్రీకృత పరిపాలన ప్రవేశపెట్టిన తర్వాత ప్రధానఘట్టమైన మార్పు వచ్చింది. ప్రజాపరిపాలనా వ్యవస్థకు ఇది గొడ్డలిపెట్టు.

వయోజన ఓటింగు హక్కు ప్రాతిపదికపై ప్రజాస్వామిక పరిపాలన పునరుద్ధరణ విదేశీపరిపాలన ఫలితంగా తెగిపోయిన చరిత్రాత్మక పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టడం ప్రాచీన భారత దేశంలో వయోజన ఓటింగు హక్కు వున్నది. ఆధునిక భారతదేశం దానిని పునరుద్ధరించినది.

1952 ఎన్నికలకు పూర్వం

1952 ఎన్నికలకుపూర్వం అప్పుడు రాష్ట్రాలనబడే 9 పార్టు-ఎ రాష్ట్రాలు 1935 భారత ప్రభుత్వం చట్టంక్రింద కేంద్ర రాష్ట్ర శాసనసభలకు "పరిమిత ఎన్నికల హక్కులు" కలిగి వుండేవి. ఓటర్ల అర్హతలు సూత్రం రాష్ట్రం రాష్ట్రానికీ వేరుగావుండేవి. అయితే వన్నులు, ఆస్థులు అక్షరాస్యత మొదలైన విషయాలు అన్నిచోట్ల వర్తింపచేసే వారు.

అట్టి పరిమితులు అభ్యుదయ నిరోధకమైనవని భావించేవారు. 1920 వరకూ భారతరాజ్యాంగ సూత్రాలను నిర్ణయించడానికి అఖిలపక్ష సమావేశం నియమించిన నెహ్రూ కమిటీ వయోజన ఓటింగు హక్కు సిఫార్సు చేసేవరకూ పై పద్ధతే వుండేది.

మొదటి రౌండు లేబిలు సమావేశం

మొదటి రౌండు టేబుల్ సమావేశం తాలూకు ఎన్నికల హక్కుల ఉపసంఘం వయోజన ఓటింగు హక్కు కల్పన దేశంయొక్క చరమ లక్ష్యం అని సిఫార్సుచేసింది. ఆ ఉపసంఘం 1932 లో సమర్పించిన నివేదికలో వయోజన ఓటింగు హక్కుకు అనుకూలముగా బలమైన వాదం వున్నదానిని ప్రవేశపెట్టడం వాంఛనీయం కాదని సిఫార్సు చేశారు.

రాజ్యాంగ నిర్ణయసభ తాలూకు ప్రాథమిక హక్కుల ఉపసంఘం, అల్పసంఖ్యాక వర్గాల ఉపసంఘం వయోజన ఓటింగు హక్కు రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుగా చేర్చాలని సిఫార్సు చేసింది.

అల్ప సంఖ్యాక వర్గాలు, ప్రాథమిక హక్కుల సలహా సంఘం దానిని ప్రాథమిక హక్కులలో చేర్చకుండా రాజ్యాంగంలో వేరొకచోట చేర్చాలని సూచించారు.

ప్రజా ప్రతినిధుల సభకు, రాష్ట్ర శాసన సభకు ఎన్నికల ప్రయోజన ఓటింగు పద్ధతిపై జరగాలని రాజ్యాంగంలలో 326వ అధ్యాయంలో పొందుపరచబడింది.

వయోజన ఓటింగు పద్ధతి అతి మహత్తరమైన కార్యభారమనీ అందువలన అది వాంఛనీయంకాదనీ ఒక వాదన. నిరక్షరాస్యులైన ఓటర్లు తమ ఓట్లను విమోచనతోనూ, రహస్యంగానూ, వేయకపోతే ఎన్నికల ఒక ప్రహసనం కాగలదని మరికొందరి వాదన.

ఇవన్నీ కొన్ని ఇబ్బందులే ప్రజాస్వామ్యంపట్ల భక్తి విశ్వాసాలతో రాజ్యాంగ నిర్ణయసభ వయోజన ఓటింగు పద్ధతిని ఆమోదించింది. ప్రజాసేకంపట్ల ప్రజల పరిజ్ఞానంపట్ల విశ్వాసాన్ని వెల్లడించినది పైనిర్ణయం. ఆ విశ్వాసం సక్రమమైనదేనని లోగడ రెండు జనరలు ఎన్నికలు నిరూపించాయి.

భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్

ప్రధాన లక్ష్యాలను సాధించిందని నివేదిక ద్వారా ధృవీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 31

భారత్ ఎలక్ట్రానిక్సు లిమిటెడ్ ప్రధాన లక్ష్యాన్ని సాధించినదని ఆ సంస్థ నిర్వహణ కలాపాలను గురించి ఇటీవలి పార్లమెంటుకు సమర్పించిన నివేదిక ధృవపరుస్తున్నది. టాన్సు మీటర్లు, ట్రాన్సు రిసీవర్లు, ఆసిలేటర్లు, యాంప్లిఫైయర్లు, రాడార్-ఎక్సుకే యంత్రాలు, శస్త్ర వైద్య చికిత్సా పరికరాలు, నమూనాలు తయారుచేసి క్రమంగా వాటిని ఉత్పత్తి చేయడం ఈ సంస్థ లక్ష్యం. వాల్వులతోసహా అనేక రకాల ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా తయారు చేస్తారు. ఈ ఫ్యాక్టరీ 1956 లో నెలకొల్పబడినప్పటినుండి యీఏడు సంవత్సరాలలోనూ యీ ఫ్యాక్టరీ క్రమంగా అభివృద్ధి చెందుతున్నది. 1956-57 లో రు. 5.97 లక్షల విలువగల పరికరాలు ఉత్పత్తి కాగా, 1960-61 లో రు. 171,58 లక్షల నికరలాభం వచ్చింది. అంత క్రితం సంవత్సరంలో వచ్చిన నికరలాభం రు. 7.04 లక్షలు మాత్రమే వచ్చింది. అనేక బాలారిష్టాలను ఎదుర్కొని యీ ఫ్యాక్టరీ ఇంతటి అభివృద్ధిని సాధించడం ముదావహం. దీనికి ఉజ్జ్వల భవిష్యత్తు వున్నదనడంలో సందేహంలేదు.

మరొక విజయం యీ సంవత్సరం మాస్టర్ ఆసిలేటరు నమూనా తయారు చేయడం ఉత్పత్తి చేయడం జరిగింది. సమీక్షా సంవత్సరంలో కొత్త ఆసిలేటరుతో 30 ట్రాన్సు మీటర్లను తయారుచేసి శాతాదార్లకు విక్రయించారు. పోర్టుబుల్ ట్రాన్సు రిసీవర్ తయారీకి విదేశ మారక ద్రవ్యం ఆవసరాన్ని తగ్గించడానికి పారిశ్రామిక ఇంజనీరింగు శాఖ ఒక కొత్త పద్ధతిని రూపొందించి విడిభాగాలను తయారు చేస్తున్నారు. 1961-62 లో రు. 204 లక్షల విలువగల పరికరాలను ఉత్పత్తి చేయడానికి ప్రణాళిక వేశారు. అనికగా రు. 25 లక్షల విలువగల వాల్వులు, ఆసిలేటర్లు తయారుచేస్తారు.

నౌకాదళ దినోత్సవం

గతవారపు విశేషాలలో నౌకాదళ దినోత్సవాలు ముఖ్యంగా పేర్కొనదగ్గవి. లోగడవలెనే యీ ఉత్సవాలు దేశ వ్యాప్తంగా జరిగాయి. నౌకాదళ ప్రాభవాన్ని ప్రజలకు తెలియజేయడమే యీ ఉత్సవాల లక్ష్యం. నౌకాదళ ప్రస్తుత విస్తరణ కృషి పూర్తి కావడం, విమాన వాహక, నౌకలు సేకరణ యీ సంవత్సరపు నౌకాదళ దినోత్సవ ప్రత్యేక విశేషాలు. భారత ప్రజల నౌకా వాణిజ్యం, సముద్రయానపు అలవాటు చరిత్ర వుదయించినప్పటినుంచి తెలిసినవే అయినా భారత నౌకాదళం చిరుప్రాయములో వున్నదనీ, అయినా యీ 12 ఏళ్లలో ఇంతగా అభివృద్ధి చెందడం ముదావహమనీ ఉపరాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ తమ సందేశంలో తెలియజేశారు. భారత నౌకాదళం యొక్క తొలి విమాన వాహక నౌక-విక్రాంత్ సేకరణ భారత నౌకాదళ చరిత్రలో ఒక మైలురాయి వంటిది. దేశ రక్షణకు ఈ కొత్త నౌక మన నౌకాదళానికి ఎంతగానో తోడ్పడుతుంది. కోయంబత్తూరులో నౌకాదళ వైమానిక కేంద్రం "ఐ. యన్. యస్. హంసా" సెప్టెంబరులో ఏర్పాటు చేశారు

భారతీయ దళం ఉత్సవం

1917 లో బాంబ్రై యుద్ధరంగంలో భారత ఆశ్వికదళం-రెండవ బెంగాలు లాన్సర్సు సాధించిన ఘన విజయం జ్ఞాపకార్థం గాజాలోని భారతీయ దళం ఉత్సవం జరుపుకున్నారు. ఇక్కడి భారతీయ సైనిక దళం సేనాని కర్నల్ హెచ్. యస్. భిష్టు గృహంలో విందు జరిగింది. రెండవ శిఖ్ఖు బ్యాండు దళంవారు నృత్య సంగీతం గానం చేశారు. ఈ దళం సేనానికి స్టాఫు ఆఫీసరు, రెండవ బెంగాలు లాన్సర్సు దళానికి చెందినటువంటి కెప్టెన్ బి. సి. జోషి ఈ ఉత్సవాలను నిర్వహించారు.

భారత సైనికులకు మోసవాన్ తెగల స్వాగతం

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని పశ్చిమ కామెంగ్-సరిహద్దువద్ద భూటాన్, టిబెట్‌ల మధ్యగల మారుమూల ప్రాంతంలోని మోసపాన్ తెగవారు అక్కడి మన సైనిక ఉద్యోగులకు అఖండమైన స్వాగతం యిచ్చారు. మన సాయుధ దళాల ప్రధాని చీఫ్ ఆఫ్ జనరలు "స్టాఫ్" అక్కడికి వెళ్ళినప్పుడు అక్కడివారు ఘనమైన సత్కారం చేశారు.

మోసపాన్ తెగలవారు మర్యాద, మన్ననలను పెరుపొందారు. వారు శ్రమ జీవులు. తివాచీల నేత, గుఱ్ఱాలు, యాక్ మృగాలు, గొర్రెల పెంపకం వారి ప్రధాన వృత్తులు. ఈ పీఠభూమి ఉన్నత పర్వత శ్రేణులలో 10,000 అడుగుల ఎత్తున వున్నది. టెజాపూర్, మిస్సమరి, ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని తదితర చోట్లగల సైనిక యూనిట్లను సైనిక ప్రధాని చూచారు. దారి పొడవునా వారికి స్థానిక ప్రజలు అఖండ స్వాగతం యిచ్చారు. మన సైనికులు 14,000 అడుగుల ఎత్తువగల ఆ ప్రాంతంలో మంచుతో దట్టంగా కప్పబడిన ఆ ప్రాంతంలో రోడ్లు వేయడం చూచారు. వాతావరణ పరిస్థితులు వ్యతిరేకంవున్నా, జీవిత పరిస్థితులు దుర్భరంగావున్నా లెక్కచేయక, మన సైనికులు ప్రశంసనీయంగా కృషి చేసినందుకు వారిని అభినందించారు. దలైలామా భారతదేశానికి వచ్చిన మార్గంలోగల టవాంగ్ ప్రజలుకూడా మనవారికి ఘన స్వాగతం యిచ్చారు. కర్రతో చేసిన మునుగులు, శ్రేలు, వళ్ళబుట్టలు, పూలకుండీలు, తేనీటి కప్పులు మన సైనిక ప్రధానికి బహూకరించారు. మన సైనిక ప్రధాని అక్కడి క్లబ్బుకు, ఆస్పత్రికి, పాఠశాలలకు నగదు విరాళం యివ్వడమేగాక, పంచదార, ఉప్పు, వస్త్రాలు, స్థానిక ప్రజలకు పంచిపెట్టారు.

నిజాంపురం యువకమండలి

సంగారెడ్డి, డిసెంబర్ 31

సంగారెడ్డి యలూకా నిజాంపురములో యీ నెల 26 సదాశివపేట జిల్లాకుసమితి యస్. ఇ. ఓ. గారి యధ్వర్యమున్న యువకమండలి స్థాపింపబడెను. ఈమండలికి ఈ దిగువ రీతిగా కార్యవర్గము ఎన్నుకోబడెను.

అధ్యక్షులు: బి. రామచంద్రారెడ్డి ఉపాధ్యక్షులు బి. జాగారెడ్డి కార్యదర్శి బి. వెంకటరాములు కోశాధికారి ఎం. చంద్రశేఖరం మొత్తం(60) సభ్యులతో ఎన్నికలు జరుపబడెను. యువజన సేవావిధానముల గూర్చి ఎస్. ఇ. ఓ. గారు. బి. రామచంద్రారెడ్డి బి వెంకటరాములుపన్యసించిరి. కార్యకలాపములు గ్రామము లన్నిటిలోను వ్యాపింపజేయుటయే సమితి లక్ష్యమని వక్కాణించిరి. గ్రామస్థులు హెచ్చు సంఖ్యలోముందుకువచ్చి శిక్షణ పొంది నవీన పద్ధతులు తెలిసికొని వాటిని తమ తమ గ్రామములలో అమలు పెట్టాలని కోరారు.

నవీన వ్యవసాయ పద్ధతులు, ఎరువులు మొదలగు వాటినిగురించి వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ జంగారెడ్డి ఉపన్యసించిరి. పశుపాలన వాటి రోగనివారణ పద్ధతులగురించి విస్తరణాధికారి శ్రీ సత్యనారాయణ తెలిపిరి. శ్రీ. కృష్ణగౌడు (విద్యావిస్తరణాధికారి) నిర్బంధ ప్రాథమిక విద్య మరియు మధ్యాహ్న భోజనము గురించి వివరించిరి. శ్రీ మోహనరెడ్డి పరిశ్రమల (విస్తరణాధికారి) పరిశ్రమం విశిష్టతను వివరించుచు రైతులు తమ విరామకాల మందిట్టి పరిశ్రమల నవలంబించి తమ జీవనోపాధిని హెచ్చించగోరిరి.

గ్రామములలోని స్త్రీ పురుషులెల్లరుకలిసి 200 మంది అస్యుత్సాహముతో శ్రమ దానమందు పాల్గొని గ్రామములోనికిలొచ్చు 200 అడుగుల పొడువు రోడ్డునుపేసి దానికరు ప్రక్కల కాశ్వలనుత్రవ్విరి.

గృహ పరిశుభ్రత మరియు పశు ప్రదర్శనపోటీలు ఆరు ప్రబంధములు పంచబడెను. శ్రీ విప్పన్న హరిజనుడు గృహపరిశుభ్రత పోటీలో ప్రథమ బహుమతి నందియెల్లర ప్రశంసకుపాత్రుడయ్యెను.

రాత్రివేళల విశేష కార్యక్రమము గ్రామీణ నృత్యములు భజనలు ప్రదర్శింపబడెను.

తెలుసుకోదగ్గ విశేషాలు:

గ్రామప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలు

రెండవపంచవర్ష ప్రణాళిక అఖరు నాటికి సుమారు 23,000 పట్టణాలు. గ్రామాలలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించారు.

రెండవప్రణాళికాకాలంలో 2000 గ్రామాలకు ఆ సౌకర్యాలు కల్పించాలన్న ప్రణాళిక లక

చిత్ర సీమ

తేనె తీసేందుకు శాస్త్రీయ పద్ధతులు ఫిల్మ్సు శాఖ డాక్యుమెంటరీ

తేనె పట్టులోంచి తేనె తీసేందుకు సంబంధించిన ఆధునిక పద్ధతులను వివరిస్తూ ఫిల్మ్సు శాఖ ఒక డాక్యుమెంటరీని తీసి యీ వారంలో విడుదల చేస్తోంది.

గ్రామస్థులు అశాస్త్రీయమైన పద్ధతులలో తేనె పట్టులనుంచి తేనె తీస్తున్నారు. కాని యిప్పుడు గ్రామసీమలలో కూడా తేనె తీసేందుకు ఆధునిక శాస్త్రీయ పద్ధతులు ప్రవేశపెట్టారు.

తేనె తీసేందుకు శాస్త్రీయ పద్ధతులను ప్రచారం చేయడంలో ఖాదీ, గ్రామ పరిశ్రమల మండలి పాల్గొన్నది. కృషికూడా యీ డాక్యుమెంటరీలో వివరించబడింది.

భారతవార్తా చిత్రం

అంతర్జాతీయ సహకారానికి ప్రబల నిదర్శనంగా వెలుగొందుతున్న బొంబాయిలోని భారత పాంకేతిక విజ్ఞాన సంస్థనూ, గుజరాత్‌లోని అంకలేశర్ చమురు గనులనూ సోవియట్ అధ్యక్షులు సందర్శించడం-యీ నెల 29 వ తేదీన దేశవ్యాప్తంగా విడుదలవుతున్న భారత వార్తా చిత్రంలో ప్రధానాంశం.

గోవా ప్రజలకు రాష్ట్రపతి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సందేశం న్యూఢిల్లీలో అంతర్జాతీయ ఆసియా పురావస్తు సంపద మహాసభ, పాట్నాలో భారత లోడ్ల నిర్మాణ మహాసభ, లక్నోలో భూగర్భ సర్వేశాఖ ప్రాంతీయ కార్యాలయం స్థాపన దృశ్యాలుకూడా యిందులో వున్నాయి.

కటాంగానికా స్వాతంత్ర్య అవతరణ ఉత్సవాలు, న్యూయార్కులోని మెట్రోపాలిటన్ కళా వస్తు ప్రదర్శనశాల ఒక కోటి రూపాయలకు కొన్న అరిస్టాటిల్ వర్ణ చిత్రం తాలూకు దృశ్యాలుకూడా యిందులో వున్నాయి.

చెకోస్లావాకియా నాటక రంగం

గడచిన పదహారు సంవత్సరాలలో చెకోస్లావాకియా నాటక రంగంలో మహత్తరమైన అభివృద్ధి సాధింపబడ్డది. ప్రపంచమంతటిలోకీ నాటకాలను సందర్శించే వారి సంఖ్య ఈ దేశంలో ఎక్కువ. దీనినిబట్టి నాటక కళకు ఈ దేశంలోవున్న ప్రోత్సాహపరణలు గొప్పవని అర్థమవుతుంది; నాటకాలు, ప్రదర్శనల సంఖ్య ఎక్కువవుతుండడమే కాదు మంచి మంచి నాటకాలు వస్తుండటం ఒక చెప్పుకోదగ్గ విశేషం.

నాటకాలలో కళాత్మక పరిపక్వత సాధింపబడుతుండటంతోపాటు బూర్జువా కళా రీతులకు, పాతపడిపోయిన పరాన్న భుక్కుల దుష్ట మనస్తత్వ చిత్రణలకు కూడా స్వస్తి వాచకం చెప్పబడుతున్నది. గత కాలపు బూర్జువా సామాజిక వ్యవస్థ పోవటంతో, కొత్త నాటకాలు అత్యధిక సంఖ్యలో రాసాగాయి. అనేక మండలికి నాటక సమాజాలు మహత్తరమైన ప్రగతిని సాధించాయి. ప్రాగ్, బ్రతిస్లావా, ప్లజెన్, ఒలోమెంక్, ఓస్ట్రావా, బ్రనోలలో ప్రమాణంగా చెప్పుదగ్గ అనేక నాటక సమాజాలు వెలిశాయి.

మండలికి సమాజం ఎంత చిన్నదైనా కళా దృష్ట్యా ఉన్నత ప్రమాణాలను సాధింపగలుగుతున్నది. సోషలిస్టు సమాజంలో నాటక కళపట్ల, ప్రత్యేక శిక్షణపట్ల, విద్యా విజ్ఞానాల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహించబడుతున్నందువల్లనే ఈ కళకూడా ఇతర జీవిత రంగాలన్నింటితోపాటు ముందంజ వెయ్యగలుగుతున్నది.

అభ్యుదయ శీలక నాటక సృష్టిపట్ల ఎక్కువగా శ్రద్ధ వహించటం జరిగింది. నాటకాల పరమార్థం డబ్బు చేసుకోవటం కాదు, ప్రజలకు వెలుగు బాట చూపించటం, దేశీయ ఉత్తమ నాటకాలనేగాక, విదేశ సాహిత్యాలలో పేరెన్నికగన్న నాటకాలు కూడా సర్వత్రా ఆడబడుతున్నాయి. మోలియర్, గోల్డానీ, ఓస్ట్రావస్కీజ్, చెకోవ్, లోప్ డివెగా, గ్లక్ మొదలైనవారి కృతులు; టైల్, క్లిక్ పెరా, స్మెతానా, డ్వోరక్, జనసెక్, కరెల్ కపెక్ తదితర దేశీయ రచయితల కృతులతోపాటు ప్రతిచోటా ప్రదర్శింపబడుతున్నాయి.

1948 ఫిబ్రవరి తరువాత సోషలిస్టు సృజనాత్మక రీతులకు మంచి ప్రాముఖ్యం వచ్చింది. సోవియట్ నాటకాలు, ఈ నవీన రీతి జ్యాప్తికెక్కటానికి అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. కరవాన్ రచించిన "మిడ్‌నైట్ మాస్," ప్లావికో రచించిన "పరిబర్తిన్ ఆఫ్ ది హార్ట్" మొదలైన నాటకాలు దాదాపు ఇరవై, నవ నాటక సృష్టిని ఎంతో ముందుకు తినుకపొయ్యాయి. ఇప్పుడు ఆడబడుతున్న నాటకాలు ప్రతి నూరింటిలో అరవై కొత్తవే. నాటక వస్తువులలో సమకాలీన జీవితం ప్రతిబింబితమవుతుండటం మరొక విశేషం. ఆకురాలు కాలంలో ప్రతి స్లావాలో జరుగుతున్న "సమకాలీన నాటకోత్సవం-" ఈ కొత్తదనాన్ని సుమ్మూర్తులా ప్రదర్శించబోతున్నది. జాతీయ నాటకశాల ప్రదర్శించిన హ్రూబిన్ నాటకం, "ఆగస్టు నెలలో ఒక ఆదివారం" హాస్య నాటకశాల ప్రదర్శించిన బ్లాజెక్ నాటకం, "మూడో కోరిక" యథార్థ నాటకశాల ప్రదర్శించిన కొహౌట్ నాటకం "అటువంటి ప్రేమ" వందలజాలది మార్లు ఆడబడి ఇప్పటికే మహత్తరముగా ప్రజా హృదయాన్ని చూరగొన్నాయి. స్లోవక్ స్వరశాలలు నుబోస్, కిక్కర్ కొన్ని కొత్త సంగీత నృత్య నాటకాలను సృష్టించారు. జెక్ స్వరశాలలు జాన్ హాసన్, జరీపయెరే, వాక్లావ్ త్రోజన్ కొన్ని కొత్త సంగీత రూపకాలను సృష్టించారు. 1945 తరువాత 46 కొత్త సంగీత నృత్య నాటకాలు వచ్చాయి. జె. కె. టైల్ నాటకాలు, బెర్లిన్, మాస్కో, పెకింగ్‌లలో ప్రదర్శింపబడుతూ బహుజనాదరణను చూరగొంటున్నాయి. మా దేశ ప్రసిద్ధ స్వరశాలలు స్మెతానా, డ్వోరక్, జనసెక్ విదేశాలలో అనేకచోట్ల ప్రదర్శనలిస్తూ ఈ నవ కళకు విఖ్యాతిని ఆర్జించి పెడుతున్నారు. జీరసెక్, కపెక్‌ల కొత్త నాటకాలకు కూడా మంచి ప్రఖ్యాతి వస్తున్నది. సుబెక్ రచించిన "క్రుత్నావా", హనూస్ రచించిన నృత్య సంగీత నాటకం "ఒథెల్లో", "ఇద్దరు అధిపతుల భృత్యుడు" అన్నవి దేశమంతటా పేరెన్నిక గన్నాయి. కొత్త నాటకాలను ఈ విధంగా ఎన్నింటినైనా పేర్కొనవచ్చు. బ్రుసెల్స్‌లో జరిగిన ప్రపంచ ప్రదర్శనలోకూడా, మా నాటకాలు మంచి విఖ్యాతిని ఆర్జించుకున్నాయి. మా "వపెట్" నాటకాలు (బొమ్మలాటలు) స్పెజబ్బల్, హుర్విసెక్‌ల ఆధ్వర్యంలో ప్రపంచ ఖ్యాతిని ఆర్జించుకున్నాయి. చెకోస్లావాకియా నాటక కళ బహుముఖాల వికసిస్తున్నది. జెక్, స్లోవక్ జాతీయ సంస్కృతులలో ఒక చక్కటి పొందిక కూడా వస్తున్నది. చెకోస్లావాకియా నాటక కళాకారులు ఒక సంఘాన్ని నెలకొల్పుకున్నారు. ఈ సంఘాధ్యక్షులు కార్లోవీవారీ, మరియన్‌స్కే-లాజ్నేలలో ఏటా పెద్ద పెద్ద నాటకోత్సవాలు జరుపబడుతున్నాయి. చెక్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తు త్వరలో చెక్ నాటక కళా చరిత్రను వెలువరించబోతున్నది. ఛార్లెస్ విశ్వవిద్యాలయం ప్రత్యేకంగా ఒక నాటక కళా పీఠాన్ని నెలకొల్పి శాస్త్రీయ శిక్షణ నివ్వబోతున్నది. విదేశ నాటక దళాలు ఈ దేశంలో ప్రదర్శనలిస్తూ చర్యటనలను జరుపుతుండటంకూడా ఈ కళా వికసనానికి ఒక ఉత్తేజన అవుతున్నది.

దేశంలో ఈనాడు, ఐదువేలకు పైగా ఔత్సాహిక నాటక కళా బృందాలు ఈ రంగంలో కృషి చేస్తున్నాయి. ఈ నాటక బృందాలలో చేరి పేలాది మంది పౌరులు తమ కళాత్మక ప్రతిభా సామర్థ్యాలను అభివృద్ధి పరచుకొన గలుగుతున్నారు. ప్రహోనోవ్-జెరసెక్ నాటకోత్సవాలు, ప్రుదిమ్ బొమ్మలాట ఉత్సవాలు, అనేక జాతీయ నాటక పోటీలు ఈ ఔత్సాహిక కళా బృందాల కృషికి ప్రోత్సహిస్తున్నాయి. ఈ బృందాలు వృత్తి నాటకశాలల సహకారాన్నికూడా పొందుతున్నాయి. అనేక గ్రామీణ నాటక సంస్థలు కొత్త కొత్త నాటకాలను సృష్టిస్తూ-ఈ కళా రంగంలో ముందంజ వేస్తుండటం అభినందించదగ్గ విషయం.

జీవితంలో నుంచి

ఇంత పెద్ద ఎత్తున ఈ కళాత్మక కృషి కొనసాగించబడుతున్న మాట నిజమే, అది ఎంతో హర్షణీయమైన విషయమే కానీ ఈ కళలో ప్రగతిని, గుణాత్మకమైన వికాసాన్ని సాధించటానికి అనేక సంక్లిష్ట సమస్యలను పరిష్కరించుకోవాలి. జీవితంలో వస్తున్న ప్రగతి- అభ్యుదయకరమైన సమాజం, నాటక దర్పణంమీద ప్రతిబింబించాలి. కొన్ని హఠాత్సంభవాలైన పరిణామాలను ముందుగానే ఊహించగలగాలి. పాత విషయాలను విడిచిపెట్టి, కొత్త వాటితో నిరంతరం ముందుకు సాగుతుండాలి. ముఖ్యంగా మా నాటక కర్తలు, నాటకరంగ కార్యకర్తలు సాంఘిక ప్రయోజనాల విలువను గుర్తించి, అప్రమత్తతతో వ్యవహరిస్తున్నారు. గుణాత్మక వికాసం ప్రధాన ధ్యేయమవుతున్నది. ప్రజాదరణ పొందే నాటకం, జీవితాన్ని ప్రతిబింబించటమేగాక, జీవిత సత్యం ప్రేక్షకుల మనస్సును హత్తుకపొయ్యేటట్లు చెయ్యగలగాలి ప్రజలలో ఆవిర్భవిస్తున్న నవమానవుణ్ణి, కళా రంగం మీదికి తీసుకరాగలగాలి. ప్రేక్షకులకూ, కళాకారులకు మధ్యన ఒక చక్కటి అవగాహన ఏర్పడాలి. అంటే నాటకమే ఒక సభ్యసమాజాన్ని సృష్టించాలి. ఇది ప్రగతికి మూలకంద మవుతుంది.

నాటకాల గురించి

విజయ ప్రదమైన 1948 ఫిబ్రవరి తరువాత, నాటకాలు, ప్రదర్శనశాలలు జాతీయ ఆస్తుల క్రింద పరిగణించబడ్డాయి. వీటిని సాంస్కృతిక నిధులని నిర్దేశిస్తూ ప్రత్యేకంగా ఒక చట్టం అమలుకు తీసుకరాబడింది. దీనితో శ్రామిక ప్రజలకు ప్రదర్శనాలయాలే ఒక విధంగా విద్యా కేంద్రాలైనాయి. ఇదొక గణనీయమైన పరిణామం.

విస్తార కృషి

ఇప్పుడు చెకోస్లావాకియాలో ముఖ్యంగా 116 బృందాలు ఈకళకు అంకితమై కృషిచేస్తున్నాయి. వీటికి 64 ప్రత్యేక ప్రదర్శనాలయాలు ఉన్నాయి. వీటిలో 13 నృత్య నాటక బృందాలు; 9 నృత్య కళా బృందాలు; 10 లలిత సంగీత బృందాలు; 65 నాటక సమాజాలు; 4 యువజన నాటక బృందాలు; 15 "వపెట్" నాటక బృందాలు. ప్రత్యేకంగా 10 సంచార నాటక బృందాలు పల్లె ప్రాంతాలలో ప్రదర్శనలిస్తున్నాయి.

స్లోవాకియా నాటక బృందాలు: 1938 నుంచీ బ్రతిస్లావా, కొసైస్‌లలో మహత్తర కృషిని కొనసాగిస్తున్నాయి. అమెరికా అంత పెద్ద దేశానికి ఒక్క నృత్య నాటక బృందమే ఉన్నది. లండన్ రాయల్ బాలెట్ సభ్యులు, 120 మంది మాత్రమే. మా నృత్య నాటక దళం వీటికంటే ఎంతో పెద్దది. నాటక రంగంలో నవ సృష్టికి మహత్తర ప్రాముఖ్యాన్నిస్తూ చెకోస్లావాకియా ముందంజ వేస్తుండటం ప్రశంసార్హమైన విషయం.

'ఆరాధన'

జగపతి పిక్చర్సువారి తెలుగు సాంఘిక చిత్రం ఆరాధన శ్రీ డి. మధుసూదనరావు దర్శకత్వాన తయారై విడుదలకు సిద్ధంగా వున్నది. దీనిలో నాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడి, సావిత్రి గిరిజ, రాజశ్రీ మొదలైనవారు నటించారు. రేలంగి, రమణారెడ్డి హాస్యం యీ చిత్రానికి జీవంపోసింది. శ్రీ ఎస్. రాజేశ్వరరావు సంగీతం ప్రేక్షకులను ఆనందతన్మయులను చేస్తుంది.

బికారి రాముడు

ప్రముఖ రచయిత శ్రీ పాలగుమ్మి పద్మరాజు చే రూపొందించబడ్డ "బికారి రాముడు" తెలుగు సాంఘిక చిత్రం హైదరాబాద్ సికింద్రాబాదు నగరాలలో సుందర్ పిక్చర్సు సర్క్యూట్ ద్వారా త్వరలో విడుదల కానున్నది. యీ చిత్రానికి శ్రీ పద్మరాజుగారే కథా రచయిత. దీనిలో సుప్రసిద్ధ నటీనటులుగా పేరొందిన జి. వరలక్ష్మి, రాజనులోచన, మీనాక్షిమారి, కాంతారావు, సి. ఎస్. ఆర్. రమణారెడ్డి, నాగభూషణం మొదలైనవారు నటించారు. దీనికి పద్మరాజు ఆరుద్ర మల్లాది ప్రభృతులు పాటలు వ్రాశారు. నూతన సంగీత దర్శకులు శ్రీ గోపాలం బాణీలను కూర్చారు.

శ్రీవల్లీ కళ్యాణం

వాణీ ఫిలింసు డిస్ట్రిబ్యూటర్స్‌చే విడుదలవుతున్న యీ చిత్రం గేవా కలర్‌లో నిర్మించబడినది. దీనిలో శివాజీ గణేశన్ పద్మిని రాగిణి చంద్రబాబు నృత్యాగ్రేసులు నటించారు. ఈ చిత్రానికి శ్రీ శ్రీ పాటలు పాటలు కూర్చారు. శ్రీ చలపతిరావు (ఇల్లరికం ఫేం) సంగీత దర్శకత్వం వహించారు. దీనిలోని కథా వస్తువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వస్వామి శ్రీ వల్లీల ప్రణయ కలాపాలకు సంబంధించినది.

1961 లో విజ్ఞానశాస్త్ర విజయాలు

వాషింగ్టన్, డిసెంబర్ 31

1961 లో అమెరికన్ శాస్త్రజ్ఞులు అంతరిక్ష పరిశోధనలో గణనీయమైన విజయాలు సాధించారు. ఇతర రంగాలలో కూడా ముఖ్య విజయాలు లభించినవి.

అమెరికన్ శాస్త్రవేత్తలకు అమెరికాలో ఉంటున్న విదేశీ శాస్త్రవేత్తలకు ఫిజిక్సు, కెమిస్ట్రీ, ఫిజియాలజీలో వచ్చిన నోబెల్ బహుమానాలే అమెరికా విజ్ఞానశాస్త్ర ప్రగతికి నిదర్శనాలు

ప్రపంచంలోకెల్లా బహు శక్తిమంతమైన శాటరన్ రాకెట్ విహాయసమండల యాత్ర రాకెట్ ఇంజనుల అభివృద్ధిని, అంతరిక్ష శాస్త్ర ప్రగతిని సూచిస్తున్నది

1964 లో ప్రారంభం కాబోయే అమెరికా చంద్రమండల కార్యక్రమానికి 15,00 000 పౌనుల త్రోపిడి శక్తి (త్రస్టు) గల ఈ శాటరన్ రాకెట్ నిర్మించబడింది.

ఇంతవరకు అమెరికా విజయవంతముగా ప్రయోగించిన 64 ఉపగ్రహాలలోనూ, 30 ఉపగ్రహాలు 1961 లో ప్రయోగించబడినట్టివే. వీటిలో అంతరిక్ష పరిశోధన ఉపగ్రహాలు మొదటమానవాభ్యుదయానికి తోడ్పడే వాతావరణ హెచ్చరికలు చేయటానికి. నేవిగేషన్‌కి పనికివచ్చే వాటిదాకా ఉన్నవి

ప్రాజెక్టు మెర్క్యురీ కార్యక్రమం క్రింద ప్రయోగించబడిన నాలుగు విజయవంతమైన అంతరిక్ష వాహనాలు 1962 లో భూ ప్రదక్షిణ చేయనున్న అమెరికన్ వ్యోమ గామి మార్గాన్ని సుగమం చేసినవి.

నోబెల్ బహుమాన గ్రహీతలు

హార్వర్డు యూనివర్సిటీకి చెందిన డాక్టర్ జార్జి వాన్ బెకేసికి ఫిజియాలజీలో నోబెల్ బహుమతి వచ్చింది. హంగరీలో పుట్టి, ప్రస్తుతం అమెరికన్ పౌరుడుగా ఉంటున్న డాక్టర్ బెకేసికి కొత్త శ్రవణ యంత్రం కనిపెట్టినందుకు ఇది లభించింది

కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన డాక్టర్ మెల్విన్ కాల్విన్‌కి కిరణ జన్య సంయోగక్రియ (ఫొటోసింతసిస్) పరిశోధనలో చేసిన కృషికి గాను రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమానం వచ్చింది.

శాన్‌ఫర్డు యూనివర్సిటీకి చెందిన డాక్టర్ రాబర్టు హాఫ్‌స్టెటర్ యాంప్లిఫైయరు గురించి తొలిసారిగా పరిశోధన జరిపినందుకూ, ప్రస్తుతం కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పని చేస్తున్న జర్మన్ పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ రుడాల్ఫ్ మోయిస్ బావర్ ఖచ్చితంగా కాలనిర్ణయం చేయటంలో గామా కిరణాలను ఉపయోగించవచ్చునని కనిపెట్టినందుకూ వీరిద్దరికీ ఫిజిక్సులో నోబెల్ బహుమతి ఉమ్మడిగా ఇవ్వబడింది. స్పేసు-టైమ్ సంబంధమైన విషయంలో ఇన్‌స్టయిన్ సాపేక్ష సిద్ధాంత పరిశీలనకు ఈజర్మన్ శాస్త్రవేత్త కనిపెట్టిన గామా కిరణాల విధానం తోడ్పడ వచ్చును.

సముద్ర గర్భ పరిశోధనలు

ప్రాజెక్టు మూహోల్ కార్యక్రమం క్రింద అమెరికన్ శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలలో ఈ క్రింది విషయాలు కనుగొన్నారు.

రెండుకోట్ల సంవత్సరాలనాటి ప్రాణి కోటి

లంగరు లేని ఒక విచిత్రమైన నౌక సహాయంతో సముద్రంలో నీటి అడుగున 12,000 అడుగుల లోతువరకూ భూమిని తొలచటానికి వీలయింది. అంతకు ముందు కొన్ని వందల అడుగుల వరకే భూమికి రంధ్రం చేయటానికి సాధ్యపడేది భూమిగుల్ల మొదలు లోపలి మాంటిల్ దాకా నేలను తొలచటానికి ఈప్రాజెక్టు మూహోల్ కార్యక్రమం క్రింద సాధ్యమయింది. ఇది శాస్త్రీయంగానూ సాంకేతికంగానూ విశిష్టమైన కార్యక్రమం.

ఈ ప్రాజెక్టు మహోల్ అమలు జరపటానికి అంటే లోతైన సాగరాలలో భూమి గుల్ల పల్లగా ఉన్నచోట గడువు త్వరలో నిర్ణయిస్తారు. మెట్ట ప్రాంతాలలో అయితే భూమి గుల్ల మందం 80 మైళ్ళ దాకా ఉంటుంది. లోతు సముద్రాలలో దాని మందం 8 మైళ్ళు మాత్రమే ఉంటుంది.

విలియమ్ బేర్కమ్ నాయకత్వాన పనిచేస్తున్న ప్రాజెక్టు మూహోల్ బృందం మెక్సికో పశ్చిమ తీరాన భూమిని తొలిచి పసిఫిక్ సముద్రంలోని శిలాధారాలను బట్టి సముద్రాలలో ప్రాణికోటి రెండుకోట్ల సంవత్సరాల నాటిదని తేలింది.

రెండవ పొరలో కనుగొన్న విశేషం

డ్రిల్లింగు యంత్రం సముద్రం అడుగున భూమిలో 680 అడుగుల లోతుకు పోయినప్పుడు బాసాల్టు పాషాణం తెలిసింది.

తెలంగాణాలో మద్యపాన నిషేధం

భువనగిరి, డిసెంబర్ 31

భువనగిరి తాలూకా గీతపారిశ్రామిక సంఘ అధ్యక్షులు శ్రీ డి. పాపయ్య ఇలా తెలుపుచున్నారు:

ఈ మాసము 10 వ తేదీన జరిగిన మన రాష్ట్ర మంత్రివర్గ సమావేశములో తెలంగాణ సరిహద్దులలో యింతవరకు గల మూడుమైళ్ళ పరిమితి లోగల మద్యపాన నిషేధ మండలాల్ని వచ్చే అక్టోబర్ మాసము నుండి పది మైళ్ళవరకు పెంచాలనే నిర్ణయాన్ని తీసుకొన్నట్లు పత్రికలు ప్రకటించినవి. కాని ఈ సమస్యతో పాటు ఈ వృత్తితో జీవించే లీద గీత పారిశ్రామికులు పై నిర్ణయ మూలకంగా నిరుద్యోగులవనున్నారో వీరి విషయములో సర్వోదయ నాయకులు మరియు ప్రభుత్వమువారు బొత్తిగా ఆలోచించనందుకు మిక్కిలి శోచనీయముగా నున్నది.

ఈ నిర్ణయము అసంపూర్ణ నిర్ణయమేననియు ప్రత్యేకంగా మద్యపాన నిషేధాన్ని ప్రవేశపెట్టాలనే అదుర్దాతప్ప అది విజయవంతము కావాలన్న కృత నిశ్చయము కనిపించదు. మద్యపాన నిషేధం విజయవంతము కావాలంటే దీనికి సంబంధించిన సమస్యలన్నింటిని కూడా వెంటనే పరిష్కరించినవాడు మాత్రము యిది సాధ్యపడుతుందని గుర్తించవలసిన అవసరము యెంతయో కలదు.

కావున ప్రభుత్వమువారు, మద్యపాన నిషేధము సమస్యతోపాటు దానితో ముడిపడిన్న లీద గీత పారిశ్రామికుల నిరుద్యోగ సమస్యను కూడా చాల తీవ్రంగా విచారించవలసి వుంటుందని మరొకసారి విన్నవించుకొనుచున్నాను.

(మా. వి.)

బాసాల్టు మూడవ పొరలో ఉన్నదని అంతకు ముందు శాస్త్రవేత్తల అభిప్రాయం. ఇది ఈ ప్రయోగంలో లభించిన ప్రధానమైన శాస్త్ర సమాచార విశేషం సముద్ర పరిశోధలలో ఇది ఒక మైలురాయిగా పరిగణించబడుతుందని శ్రీ బేస్కమ్ అన్నారు.

మరొక సాగరగర్భ ప్రయోగంలో కొలంబియా యూనివర్సిటీ శాస్త్రజ్ఞులు, సముద్రం అడుగున ఉంచిన ఒక పరికరం సహాయంతో తొలిసారిగా భూ కంపాన్ని కనిపెట్ట గలిగారు. అట్లాంటిక్ మహా సముద్రం అడుగున నేలలో మూడున్నర మైళ్ళ లోతున పాతిపెట్టబడిన ఆ కొత్త సిస్మాగ్రాఫ్ భూమి మీద పరికరాలు కనిపెట్టే కంపనాలకంటే అతి సున్నితమైన కంపనాలను సైతం రికార్డు చేయగలిగింది.

ఈ కార్యక్రమం డైరెక్టరు మారిస్ ఈవింగ్, ఈ కొత్త పద్ధతివల్ల భూమి స్వరూపాన్ని గురించి ఇప్పటి కంటే వెయ్యి రెట్లు జాస్తి సమాచారాన్ని తెలుసుకోవచ్చు నన్నారు.

సముద్రాల లోతులు కొలవటానికి పనికివచ్చే సైంటిఫిక్ గేరుతో తొలి అల్యూమినమ్ జలాంతర్గామి నిర్మాణానికి అమెరికా ప్రభుత్వం ఒక కంట్రాక్టు ఇచ్చింది. కొత్త రకాల ఆహారము, ఖనిజ సంపద కనిపెట్టటానికి ఈ కార్యక్రమం తలపెట్టబడింది. 50 అడుగుల ఈ కొత్త "అల్యూమినాట్" నౌకను సముద్ర గర్భంలో 17000 అడుగుల లోతున విహరించటానికి అనువుగా నిర్మిస్తున్నారు ఈ నౌక ప్రపంచ సముద్రాలలో 60 శాతం చాకా పరిశీలిస్తుంది

విద్యుదుత్పాదనకు అసాధారణ శక్తిగల మాగ్నెట్

విద్యుచ్ఛక్తి రంగంలో రెండుముఖ్య విషయాలను సాధించటం జరిగింది.

వెస్టింగుహౌసు సెంట్రల్ లేబరేటరీ శాస్త్రజ్ఞులు ప్రమాణంలోనూ, బరువులోనూ శక్తిలోనూ ఇంతవరకూ ఎక్కడాలేని తొలి సూపర్ కండక్టింగ్ మాగ్నెట్ తయారుచేశారు.

ఈకొత్త మాగ్నెట్ ని సూపర్-కండక్టర్ వైరుకి అమర్చుతారు ఈవైరు జీరో ఉష్ణోగ్రత (జీరోఫారన్ హైట్‌కి 459 డిగ్రీలు తక్కువ లోయావత్తు ఎలెక్ట్రికల్ రెసిస్టెన్సును కోలోయే అసాధారణ లక్షణంగలది.

అయస్కాంత సిద్ధాంతం మేరకు అద్భుత మాగ్నెట్‌కి శక్తిని సంతరింపుకోగల తొలి మాగ్నెట్ ఇదే భవిష్యత్‌లో తయారు చేయాలనుకొంటున్న అసాధారణ శక్తిగల మాగ్నెట్లకు దీన్ని మార్గదర్శిగా పరిగణిస్తున్నారు.

ఈమాగ్నెట్లుసరాసరి విద్యుత్సాధనకు తోడ్పడగలవు. విద్యుచ్ఛక్తి ఉత్పాదన, పంపిణీ, వినియోగం నిహా, మానవునకు విద్యుచ్ఛక్తి ప్రయోజనాలకు సంబంధించిన సమస్త విషయాలలోనూ, ఈశక్తిమంతమైన మాగ్నెట్లు గొప్ప మార్పు తీసుకు రాగలవని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

గోలకొండ గ్రంథాలయము

కత్తుల వంతెన:

నవల. రచన: మహీధర రామమోహనరావు, ప్రచురణ: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ. 260 పేజీలు, వెల రు. 3-50.

అధునాతన సాంఘిక వ్యవస్థలో వ్యక్తిత్వాలబలంతో మనుగడ సాగించదలిచేవారు సమాజ గతమైన సంప్రదాయ పరిధుల్లోపడే ఇబ్బందుల్ని, చవిచూడాల్సిన భావ సంఘర్షణల్ని యీ నవల చిత్రిస్తున్నది. "కత్తుల వంతెన" పేరు చాల భావస్ఫోరకంగా ఉంది. కల్యాణి, రాజగోపాలం ఇందులో నాయకీ నాయకులు. తన వ్యామోహాల్నీ తనమీద కొందరు యువతుల వ్యామోహాల్నీ త్రోసివేసుకొని చిన్నప్పుడే పెళ్ళయిన భర్త చేత విడువబడి తిరుగా కొన్నాళ్ళకు పాత భార్యనే హక్కుగా స్వాధీనపరుచుకోదలిచిన భర్త సమక్షంలోనే ఆతని భార్యఅయి ఉండి తన జీవిత భారాన్ని మోయడానికి సుముఖురాలై నిలిచిన కల్యాణిని భావమరిది భాస్కరరావు వైదుష్యంవల్ల పెళ్ళి చేసుకుంటాడు. కథాగమనంలో నవీన యువతీయువకుల సాన్నిహిత్య సాహచర్యాల ఫలితంగా ఏర్పడే లైంగిక వాంఛల స్వరూప స్వభావాలు విపులముగా చర్చించబడ్డాయి. భాస్కరరావు పాత్రను ఒక కమ్యూనిస్టుగా చిత్రించారు. మానవ సమాజమైన ప్రవర్తన లోపాలు కమ్యూనిస్టులలో కూడా కనిపించినప్పుడు అవి ఆధారంగా కమ్యూనిస్టుల్ని విమర్శించడానికి అవకాశం ఉండకుండా కథలో వాద ప్రతివాదాల్ని పోషించుకుంటూ వచ్చారు రచయిత. కథాబలంకన్న మాదనా బలానికి యీ రచనలో ప్రాధాన్యం హెచ్చింది. శ్రీ రామమోహనరావుగారు మనుపు వ్రాసిన "రథచక్రాలు", "ఓనమాలు" నవలల తర్వాత వచ్చిన "కత్తుల వంతెన" కొంత నిరాశాజనకంగానే ఉండనాలి.

ఏమైనా, విశాలాంధ్ర ప్రచురణాలయంవారు 1961 లో నిర్వహించిన నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందడానికే అర్హమైనదీ "కత్తుల వంతెన" నవల.

కొత్తరోజులు:

నవల. రచన: గొల్లపూడి హరాయణ. ప్రచురణ: విశాలాంధ్ర ప్రచురణాలయం. 272 పేజీలు, వెల రు. 3.

ఇది విశాలాంధ్ర ప్రచురణాలయం వారి నవలల పోటీలో మూడో బహుమతి పొందిన నవల. ఇది రచయిత ప్రథమ నవలగా పేర్కొనబడినప్పటికీ గ్రామవాతావరణాన్నీ కక్షుల్నీ తెలంగాణ నేపథ్యంలో చిత్రించడం సహజంగానే సాగింది. ప్రజలపక్షాన ఉంటున్నట్లే ఉంటూ జమీందారులతో పన్నాగాలువేసి గ్రామంలోని తన పెత్తందారీ పదవిని దుర్వినియోగం చేసుకున్న ప్రజాద్రోహిగా శేషయ్య పాత్రచక్కగా పోషింపబడింది.

కథ నడక పేలవంగానే ఉంది. కథా నిర్వహణమీదకన్న ఒకవర్గాన్ని పాఠకుల దృష్టిలో ఏవ్యాపరిచి మరో సిద్ధాంతానికి జీవంపొయ్యాలన్న ఆతురతమీద ఎక్కువ శ్రద్ధచూపబడినట్లు అనిపిస్తుంది.

పాట్రిస్ లుముంబా:

స్వతంత్ర కాంగో ప్రథమ ప్రధానిగా హతమారిపోయిన లుముంబా సంగ్రహజీవితం. అనువాదం: ఎ.బి.కె. ప్రసాద్ వెల 75 న. పై. ఇదీ విశాలాంధ్ర ప్రచురణాలయం వారిదే ప్రచురణ.

స్వతంత్ర కాంగో అమరవీరుడైన లుముంబా చరిత్రను స్థూలంగా తెలుసుకోడానికి అనువైన లఘు పుస్తకమిది. కాంగో దేశ పరిస్థితులుకూడా దీనితో అవగాహనమవుతాయి. కాని ఐక్య రాజ్య సమితి ప్రధాన కార్యదర్శిగా పనిచేసి కాంగో సమస్యకే ఆత్మార్పణంచేసిన హామర్షెల్డ్‌పట్ల కమ్యూనిస్టు కూటమి దేశాలకున్న విద్వేషాన్ని బలపరిచే డాక్యుమెంట్లు అంటూ కొన్ని యీ గ్రంథంలో పొందుపరచడం పుస్తక బాగు ప్రచార ధోరణికి నిదర్శనం.

భావం:

నవల. రచన: అంతటి నరసింహం. పబ్లిషర్స్: రాయలసీమ కృష్ణారాయ పబ్లిషింగ్ వర్క్స్, అనంతపురం. 392 పేజీలు, వెల రు. 3-50.

ఈ నవలలోని ప్రధాన దృక్పథం ఇప్పటి సమాజసిద్ధ ప్రవర్తనల్లోవలె నిశ్చిష్టమైఉండే. స్త్రీ పురుషప్రవృత్తులు. "మురళి" అనే యువకుడు నాయకుడుగా నవల సాగుతుంది. నాయకి అంటూ ఒక పాత్ర ఏదీ ఉండదు. తన సొంత తమ్ముడుకాదని తెలిసిన యువతి తన తమ్ముడుగా పెరుగుతున్న పరిగణించబడుతున్న యువకుడిమీద కూడా లోలోపల "కాంక్ష" పెంచుకోడంలో ఎబ్బెట్టుతనం ఏమీలేదని కథాంశం. యువకుణ్ణి చూస్తే పరిహీనమనే భావంకూడా లేకుండా యువతులు, పెళ్ళయిన వారూకూడా లోపల ఉవ్విళ్లూరుతూ అవకాశంవస్తే అనుభవించాలని కోరుతుంటారనే యీ నవల తెలుపుతుంది. ఈ యౌవన కాంక్షలన్నీకూడా నిజమైన బంధుత్వాలు తెలియనంతకాలం విపరీత బాంధవ్యాలుగామారే ప్రమాదంకూడా లేకపోలేదని రచయిత భావం. స్త్రీ పురుష కాంక్షోగతమైన విపరీత మనస్తత్వాలన్నింటి క్రోడీకరణగా ఈ "భావం" గ్రంథాన్ని చదువుకోవచ్చు.

భువనవిజయం, రామరాయలు:

మొదటదిచారిత్రక నాటిక, రెండోది చారిత్రక నవల. రచయిత: అంతటి నరసింహం, ప్రభుత్వ కళాశాల, రాజమండ్రి. వెల మొదటిది 25 న. పై. రెండోది రు. 1-25 లు.

ఇవి రెండూ కూడా చారిత్రక వాతావరణంలో సాహిత్య దృష్టితో వ్రాయబడిన కృష్ణరాయ యుగంనాటి

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సువిసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించటానికి ఇచ్చును. ఉత్సాహాన్నికలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు
కుల్దీప్ మెడికల్ హాల్,
హాంప్లిచమన్, వల్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

భద్రతకు చిహ్నము

STATE BANK OF HYDERABAD

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆధిపత్యముక్రింద నడచు సంస్థ

బ్యాంక్‌నుండి మీరు కోరునదేమి? స్థిరత్వము, భద్రత, సేవ. ఇవన్నియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నుండి మీరు పొందగలరు. సకాలములో, సగౌరవమును, సమర్థవంతమగు సేవను మీరుకోరుచో

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
హెడ్ ఆఫీస్, హైదరాబాద్ (ఆంధ్ర) తో
సంబంధము పెట్టుకొనుడు

డిపాజిట్లు, విదేశ ద్రవ్యమారక సంబంధమైన పనిలో కూడా, వివిధ రకములైన బ్యాంక్ వ్యవహారములు. అన్నితరగతుల వారికి అనువైన పద్ధతిని. ఆకర్షణీయమైన రేట్లమీద. షరతులైన కొనసాగింపదును. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు, మద్రాసు ప్రాంతములలోవున్న మా 75 శాఖలలో దేనినుండియైన వివరములు తెలిసికోవచ్చును.

SBH-8-TEL4

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగాపనిచేయు

రింగోజోన్

ఆయింట్‌మెంట్ లేక లోషను

RINGOZONE

RINGWORM OINTMENT...LOTION

జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

మీ పిల్లలు బలముగా నుండుటకు తియ్యనిటానిక్

జిప్లా

బాలామృతం మరియు గ్రోత్ టానిక్

12 వ సంయుక్త వారం!

హైదరాబాద్ మూవీస్ వారి

పెళ్లికానిపిల్లలు

దర్శకత్వం: సీయస్ రావు

సాగర్- హైద్రాబాద్ చిత్రా- సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30. ఆటలు: 6-00, 9-30

మరియు నాగేశ్వర్ - కొత్తగూడెం

—రామకృష్ణా పిక్చర్సు విడుదల.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

గురువారం జనవరి 4

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్: అండాళ్ తిరుప్పావై, 6-35 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయవాడవలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా. 8-30 సంగీతపరిచయ కార్యక్రమము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 10-00 క్రికెట్ కామెంటరీ. 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే). 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ). 12-30 కార్మికుల కార్యక్రమము' 1-00 స్త్రీలకు(ఉర్దూ), 1-30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే), 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ బి. వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాదు బివలె. 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-20 క్రికెట్ కామెంటరీ, 4-25 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాటీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 కలం-ఇ-షేర్ మజర్ కమీల్, 7-30 నేటి మధ్యతరగతివారి సమస్యలు కొన్ని ప్రసంగం; ఎం. వెంకట రంగయ్య, 7-40 విరామ సంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి (మరాఠీసు నుండి రిలే), 8-30 రేడియో వార్తా చిత్రము, 8-40 విరామ సంగీతము, 8-45 ఎల్. రాయన్న: క్లారినెట్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయకావ్యకార్యక్రమముకన్నడకవి పంపని విక్రమార్జునవిజయం(తెలుగు), 10-00 మాళవికాకానన్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 10-15 హైద్రాబాదు ఎ వలె, 12-10 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్, 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 పి ఎస్. లక్ష్మి, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-00 పి. ఎస్. లక్ష్మి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-20 హైదరాబాదు ఎవలె, 4-25 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం. 7-30 హైదరాబాదు ఎవలె, 9-00 ఆం-వా, 9-15 లలిత్ సంగీత్, 9-30 హైదరాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని, శివస్తుతి 6-55 ప్రసార తరంగిణి. 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 కనుపర్తి హుసేన్ సాహెబ్: నాదస్వరం, 8-00 ఆం-వా 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 10-00 క్రికెట్ వ్యాఖ్య. 11-40 మాధ్యమిక పాఠశాలలకు. 12-10 లలిత సంగీతము, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 కనుపర్తి హుసేన్ సాహెబ్: నాదస్వరం, 1-30 యూనివర్సిటీలకు, 1-50 తె-వా, 2-00 క్రికెట్ వ్యాఖ్య, 2-50 విరామ సంగీతము, 3-5 క్రికెట్ వ్యాఖ్య. 4-40 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము, 7-45 సంగీతోత్సవం, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 సుఖదుఃఖాలు రూపకం రచన: నిర్వహణ: నండూరి విఠల్, 9-00 ఆం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 జాతీయ కావ్య కార్యక్రమం, 10-00 సంగీత నాటక గీతాలు, ఉషా పరిణయము, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

— —

కేంద్రార్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయి నేడు ఉదయం 9-45 గంటలకు న్యూస్ సైన్సు కళాశాల (నారాయణగూడ) ఆవరణలో ఆంధ్రప్రదేశ్ యూత్ సంక్షేమ సంస్థ ఆధ్వర్యమున ఏర్పాటు చేయబడు సభలో ప్రసంగిస్తారు.

నగర వార్తలు

నీలకంఠ కళానికేతనము అలియాబాదు

నీలకంఠ కళానికేతనము ఆధ్వర్యాన డిసెంబరు 31 వ తేదీ ఉదయం నిర్వహించబడిన సాహిత్యసభకు శ్రీ కె. లక్ష్మణరావుగారు అధ్యక్షతవహించారు. శ్రీ ఇరుగంటి కృష్ణమూర్తిగారు సాహిత్యము-సౌందర్యము అనే విషయముపై ఉపన్యసించారు. కళానికేతనము కార్యదర్శి శ్రీ ఏ. పుల్లారెడ్డి కృతజ్ఞతా సమర్పణలతో సాహిత్యసభ విజయవంతముగా ముగిసినది.

12-30 కార్మికుల కార్యక్రమము' 1-00 స్త్రీలకు(ఉర్దూ), 1-30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే), 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ బి. వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాదు బివలె. 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-20 క్రికెట్ కామెంటరీ, 4-25 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాటీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 కలం-ఇ-షేర్ మజర్ కమీల్, 7-30 నేటి మధ్యతరగతివారి సమస్యలు కొన్ని ప్రసంగం; ఎం. వెంకట రంగయ్య, 7-40 విరామ సంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి (మరాఠీసు నుండి రిలే), 8-30 రేడియో వార్తా చిత్రము, 8-40 విరామ సంగీతము, 8-45 ఎల్. రాయన్న: క్లారినెట్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయకావ్యకార్యక్రమముకన్నడకవి పంపని విక్రమార్జునవిజయం(తెలుగు), 10-00 మాళవికాకానన్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అఖిలభారత ఛాయా, చిత్రప్రదర్శన

డిసెంబర్ 31న విజయవాడలో నిర్వహణ

(మా. వి.)

విజయవాడ, జనవరి 2

5వ అఖిలభారత ఛాయా చిత్ర, చిత్రకళా ప్రదర్శన విజయవాడ కెమెరా క్లబ్ వారు మొన్న ఏర్పాటుచేశారు. ఈ ప్రదర్శనములో దాదాపు నూరుకు పైగా ఛాయా చిత్రాలు, మరో నూరు చిత్రకళా ఖండాలు ప్రదర్శించారు.

ఈ ప్రదర్శకు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. రామారావు అధ్యక్షత వహించారు.

కెమారా క్లబ్ కార్యదర్శి శ్రీ పొట్లూరి మోహనమూర్తి స్వాగతం చెప్పారు. ముఖ్య అతిథులకు శ్రీ ముద్దా కె. సోమయాజులు పూలమాలలు వేశారు. అధ్యక్షులు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనల ద్వారా చిత్రకారులలోనూ, ఫొటోగ్రాఫర్లలోనూ సమర్థత పెంపొందడం జరుగుతుందనీ, ఔత్సాహికులకు ఉత్సాహం చేకూరుతుందనీ అన్నారు.

ప్రభుత్వము ఛాయా గ్రాహకులకు శిక్షణ యివ్వడానికి ఏర్పాట్లు చేయడము ద్వారానూ, వారికి కావలసిన కెమికల్సు, పరికరాలు సులభముగా అందేటట్లు చేయడము ద్వారా నూ తోడ్పడాలని ఆయన అన్నారు.

ఫొటోగ్రాఫర్లు ఫొటోలు తీయించుకునేవారిని ఇబ్బంది పెట్టకూడదనీ, వేళపాటుతనము పాటించాలనీ శ్రీ రామారావు సూచించారు.

పోటీలలో బహుమతులు తెచ్చుకున్న వారిని ఆయన అభినందించారు.

శ్రీయుతులు మల్లెల శ్రీరామమూర్తి, షెరీఫ్ హుస్సేన్, మాదల కృష్ణారావు, వి. సుబ్బారావుగార్లు ప్రసంగించారు. క్లబ్ సభ్యులు "తోడేళ్ళు" నాటకం ప్రదర్శించారు.

నూతన సంవత్సరానికి శ్రీ ఎస్. సంజీవదేవ్ అధ్యక్షులుగానూ, శ్రీ వి. రామానుజయ్య ఉపాధ్యక్షులుగానూ, శ్రీ పి. మోహనమూర్తి కార్యదర్శిగానూ, శ్రీ ఎం. కె. సోమయాజి సహాయ కార్యదర్శిగానూ ఎన్నికయినారు.

.....

ఇల్లెందు మున్సిపాలిటీ నుండి కాంగ్రెస్ సభ్యుల తొలగింపు

(మా. వి.)

ఇల్లెందు, జనవరి 2

ఎన్నికలలో గెలుపొందిన పురపాలక సంఘ సభ్యులు శ్రీ శ్రీనివాసుల వెంకటప్పారావు, శ్రీ ఐ. వి. జాన్, శ్రీ పి. దుర్గయ్యగార్లను మాత్రమే కొంత బకాయిడబ్బు గడువులోపుగా జమకట్టించనందున హైదరాబాదు టౌన్ మున్సిపల్ కమిటీ చట్టము 28 సెక్షనుసరించి సంఘ సభ్యత్వాలు తొలగించినట్లు చెయిర్మన్ శ్రీ రాంచందర్ గోయల్ గారు (మార్వాడీ) పై కాంగ్రెస్ సభ్యులకు తెలియచేశారు. శ్రీ రాంచందర్ గోయల్ గారిని సంఘములోకి ప్రభుత్వం నామినేటు చేసి పంపించినది. -ఎన్నికయిన వారు కాదు-ఈచర్యనుగూర్చి పై అధికారులకు తెలియజేయబడినట్లు తెలియుచున్నది.

—...

జనవరి 7న అలహాబాదుకు శ్రీ నెహ్రూ ఆగమనం

అలహాబాద్, జన 2

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తన నియోజకవర్గంలోను, కేంద్ర చేశియాంగమంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నియోజకవర్గంలోను రెండు రోజులపాటు యెన్నికల ప్రచార పర్యటన జరుపుటకు యీనెల 7వ తేదీన యిచటికి వస్తున్నారు. జనవరి 7న 10-30 గంటలకు యిచటికి చేరిన వెంటనే ధన్వూర్, మెయిన్‌పూర్ బహిరంగ సభల్లో ప్రసంగించుటకు వెళ్తారు. ఆ మరురోజు మరో 8 బహిరంగ సభల్లో ఆయన ప్రసంగిస్తారు.

.....

భువనగిరి నియోజక వర్గము గ్రామాలలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారం

భువనగిరి, డిసెంబర్ 31

భువనగిరి తాలూకా గ్రామాలలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారం ప్రారంభోత్సవము-ఆర్థిక శాఖ లఘు పరిశ్రమల శాఖామాత్యులచే చేయించబడినది. గ్రామాలలో వున్న యువక కార్యకర్తలు మరియు రైతులు-పేద తరగతి ప్రజానీకము ఎక్కువ శ్రద్ధాభక్తితో యోగ్యతకలిగిన తుమ్మల లక్ష్మారెడ్డిగార్ని గెలిపించుకొనవలయునని పట్టుదలతో ప్రజానీకము పనిచేయుటమేకాక వారి వారి బంధువులకుకూడ చెప్పుటము జర్గుచున్నది-ఈ గ్రామాలలో కాంగ్రెసు సభలు జరిపినప్పుడు అట్టి సభలకు వేలాది ప్రజలు పాల్గొని సభలను జయప్రదము గావించుచున్నారు.

(మా. వి.)

జయపూరులో రాయబారి గాల్ బ్రేత్, ఆయన భార్య, "టైమ్" "లైఫ్" పత్రికల ఎడిటర్ హెన్రీ లూస్‌లు పనుగ ఎక్కి సంబర పడుతున్నారు.

చింతపల్లి సమితి స్థాయీసంఘ సమావేశ నిర్ణయాలు

నల్లగొండ, జన 2

చింతపల్లి పంచాయతీ సమితికి చెందిన ప్రణాళిక, సమాజాభివృద్ధి శాఖలకు సంబంధించిన స్థాయీ సంఘ సభ్యులు సమితి అధ్యక్షులు శ్రీడబ్ల్యు. పట్టాభి రామారావు అధ్యక్షతన సమావేశమై బ్లాక్ ప్రాంతంలో వ్యవసాయ రంగమందు సాధించిన ప్రగతిని సమీక్షించారు. కూర్మవల్లి గ్రామానికి మొక్కల పరిరక్షణ కుపయోగపడే సాధన సంపత్తిని స్ప్రేయర్సు మొదలైనవి) యివ్వడానికి స్థాయీసంఘం నిశ్చయించింది. ఈ సాధన సంపత్తి కొరకు అయ్యే ఖర్చులో ఆ గ్రామస్తులు తమ వంతు వాటా మొత్తాన్ని యిదివరకే డిపాజిట్ చేశారు. మొక్కల పరిరక్షణ కుపయోగించే సాధన సామగ్రిని అందరికి అందుబాటులో వుండేందుకై విలేజి లెవెల్ వర్కర్ వద్దవుంచడానికి స్థాయీసంఘ సభ్యులు నిశ్చయించారు.

రాబీపంట ఉత్పత్తి కార్యక్రమము అమలుపరచుటకు కొప్పోలు, ఉప్పరపాళ్ళ, మైలారంగ్రామాలుఎంపికచేయబడ్డాయి. కోళ్ళ పెంపకం అభివృద్ధి క్రింద శివన్నగూడ కావురస్తుడు శ్రీ రఘురామరెడ్డికి వంద రూపాయల సబ్సిడీ గ్రాంటు యివ్వడానికి స్థాయీ సంఘ సమావేశంలో నిశ్చయించబడినది.

బీబీగూడ గ్రామపంచాయతీ ఆధ్వర్యాన జరిగిన గ్రామసభలో గ్రామ పంచాయతీ కార్యకలాపాలు సమీక్షించబడినవి. సభలో పంచాయతీ అధ్యక్షులు శ్రీ వి. భాస్కరరావు అతిథులకు స్వాగతం చెప్పారు. గ్రామ సభలో నల్లగొండ ఆర్. డి. ఓ. నయ్యర్ అబ్బాస్ హుస్సేన్ నక్వీ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలోపాల్గొంటున్నందుకు గ్రామస్తులను అభినందించి బీబీగూడా గ్రామం ఆదర్శగ్రామంగా రూపొందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బ్లాక్ అభివృద్ధి శాఖాధికారి శ్రీ అచ్చయ్యశాస్త్రి సభలో ప్రసంగించిన మీదట యీ సందర్భములో నిర్వహించిన పోటీలందు పాల్గొని గెలుపొందినవారికి సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. రాజేశ్వరరావు బహుమతి ప్రదానం చేశారు.

—

కొప్పూరులో మాలవ్యా శత వార్షికోత్సవము

కొప్పూరు, జనవరి 2

పండిత మదనమోహన మాలవీయ శతవార్షికోత్సవం గతనెల 26 వ తేదీ సాయంకాల మిచ్చట జరుపబడెను. ఆంధ్రగీర్వాణ విద్యాపీఠములోజరుపబడిన పౌరమహాసభకు శ్రీ జటావల్లభుల పురుషోత్తం అధ్యక్షత వహించిరి. మాలవ్యాజీ దేశసేవను, సాంస్కృతిక సేవను, గుణశీలములను గురించి ఉపన్యాసములుజరిగెను. శ్రీ మానాప్రగడ శ్రీరాములు శ్రీ కేశిరాజు వేంకటనృసింహ అప్పారావు, శ్రీ గోపరాజు రాజన్న ప్రసంగించిరి. శ్రీ రెంటాల సాంబశివరావు వందనసమ్పాణంతో సభముగిసింది.

—...

బర్మా జాతీయ ఏర్ లైన్సు వ్యక్తులకు పాస్‌పోర్టులులేకుండా పాక్‌లోకి అనుమతి

కరాచి, జనవరి 2

బర్మాజాతీయ ఏర్ లైన్స్‌కు చెందిన వారిని పాస్‌పోర్టులు లేక వీసాలు లేకుండ పాకిస్తాన్‌లోకి అనుమతించుటకు పాకిస్తాన్ అంగీకరించింది. బర్మా కూడ ఇదేరీతి పాక్ వారికి అనుమతి ఇస్తుంది. ఈ అంగీకారం 1931 డిసెంబర్ 31 నుండి అమలులోకి వచ్చింది.

మాధవపూర్ బ్లాక్ ప్రారంభోత్సవం

రాష్ట్ర వ్యవసాయ మంత్రిచే

కరీంనగర్, జన 2

పంచాయతీ సమితిని యేర్పాటు చేయటం గ్రామస్థులకు స్వపరిపాలన హక్కు కల్పించటమేనని యీహక్కు సద్వినియోగమైతే గాంధీజీ ఆశించిన రామరాజ్యం నెలకొనడానికివీలేర్పడగలదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి గత నెల 28 న మహదేవ్‌పూర్ సమితి బ్లాకును ప్రారంభిస్తూ అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీ పి. వి. నరసింహారావు ఎం.ఎల్.ఏ. అధ్యక్షత వహించారు.

వ్యవసాయ మంత్రి తమ ప్రసంగములో వికేంద్రీకరణ విధానాన్ని ప్రస్తావించి అధికారం డబ్బుకు సంబంధించిన బాధ్యతలు రాష్ట్ర రాజధాని నగరం స్థాయినుంచి జిల్లా ముఖ్య పట్టణం స్థాయికి అక్కడినుంచి పంచాయతీ సమితి గ్రామీణ స్థాయివరకు పంపకం జరగటానికే యిది వుద్దేశించబడిందనిచెప్పి స్థానిక సంస్థలకు కట్టబెట్టిన విశేషాధికారాలు దుర్వినియోగము కాకుండా చూడాలని ఆయన సలహా యిచ్చారు. ప్రజలు ప్రతి సమస్యను పరిష్కరించుకొనుటకై ప్రభుత్వ సహాయంకొరకు యెదురు చూడకుండా స్థానిక గ్రామంలోనే వాటిని సర్దుబాటు చేసుకోవడానికి ప్రయత్నించాలని రాష్ట్ర మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి హితవు చెప్పారు.

దేశంలో సాధించిన అభివృద్ధిని సమీక్షించి దేశం స్వతంత్రమైన తరువాత ప్రధాని శ్రీ నెహ్రూ నాయకత్వాన వివిధ రంగాలలో ప్రజలు ప్రగతినిసాధించారన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ సమితి సభ్యులు బ్లాక్ సిబ్బంది పరస్పరసహకరించుకొంటూ ప్రజల కుపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారాయన.

బ్లాక్ ప్రారంభోత్సవానికి ముందు శ్రీ పి.వి నరసింహారావు వ్యవసాయ మంత్రికి స్వాగతం చెప్పి యీ పంచాయతీ సమితి నిర్వహణను గురించి వివరించుంటూ మాధవపూర్ ప్రాంతం తెలంగాణాలో వెనుకబడ్డప్రాంతమని దీనిని ప్రభుత్వం ఒక కంట కనిపెట్టి వుండాలని ఈ సమితికి రాష్ట్ర ప్రభుత్వము జిల్లా పరిషత్తు ఆర్థికంగా సహాయము చేయాలని అభ్యర్థించారు. పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ శ్రీనివాసరావు సమితి తరపున వ్యవసాయ మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు. మాధవపూర్ ఇన్‌స్పెక్షన్ బంగళావద్ద రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డికి స్థానిక పంచాయతీ సమితి తరపున శ్రీ పి.వి. నరసింహారావు ఒక మెమొరాండాన్ని అందచేశారు. దానికి ముందు వ్యవసాయమంత్రి అధికార్లు అనధికార్లను కలుసుకొని స్థానిక సమస్యలను చర్చించారు. ఈ చర్చలందు పాల్గొన్న అధికార్లలో జిల్లా కలెక్టరు సయ్యద్ నూరుల్ జాఫ్రీ వరంగల్ సర్కిల్ అడవుల కన్సర్వేటర్ జిల్లా అటవీ శాఖాధికారి, పెద్దపల్లి పి. డబ్ల్యు. డి. యెక్జిక్యూటివ్ యింజనీరు మొదలైన వారు కలరు.

అడవిప్రాంతాలచుట్టుప్రక్కలవున్న 8 గ్రామాలలో నివసించే వారికి నిత్య అవసరాలను గడువుకొనుటకై కొన్ని యకరాల అడవి భూమిని మంజూరు చేయవలసిందని వ్యవసాయ మంత్రికి అందచేసిన మెమొరాండంలో కోరబడినది. గోదావరివరదలువచ్చినపుడు నీటిమయమయ్యే ప్రాంతాలు [illegible] పేర్కొనబడుచున్న యేటిగట్లు [illegible] వున్న 8 గ్రామాలలో నివసించే [illegible] రిజర్వు అడవిప్రాంతంలోపునరావాస సౌకర్యం కల్పించవలసిందని దానిలో కోరబడినది వ్యవసాయమంత్రి యీ సందర్భంలో తనకుకలసిన ప్రతినిధులు చెప్పిన అంశాలను సావధానముగా విని మాధవపూర్ తదితర గ్రామాలను సందర్శించి యీ ప్రదేశాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి [illegible] పంపవలసిందని అధికారులకు [illegible] ఉత్తర్వు లిచ్చారు. తర్వాత [illegible] యన చింతకాని, సూరారం, ధన్నవాడ, కాడిచర్ల గ్రామాలందు జరిగిన సభలలో ప్రసంగించారు. ఆయా గ్రామాలలో స్థానికులు వ్యవసాయ మంత్రికి ఘనముగా స్వాగతమిచ్చారు.

(ఎ. ఎ. ఎస్)

లేఖావళి

మహబూబు నగరజిల్లాలో విలేఖరులు లేరా?

అయ్యా,

27-12-61 బుధవారము నాటి ఆంధ్రప్రభ దినపత్రికలో "అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్: పత్రికా ప్రతినిధులు పర్యటించి చూచిన విశేషాలు;" అని ఒక దీర్ఘవార్త చిత్తూరు నుంచి పంపబడినది, ప్రకటింపబడినది. అందులోని అంశములలో, ఆంధ్రప్రదేశ్ ఏవిధంగా అభివృద్ధి చెందుతున్నదో చూడడానికి కొందరు పత్రికాప్రతినిధులకు రాష్ట్ర సమాచారశాఖవారు ఇటీవల ఒక పర్యటనను ఏర్పాట్లుచేసినట్లునూ. ప్రతిజిల్లా నుంచి ఒక పత్రికా ప్రతినిధిని ఈపర్యటన బృందంలోకి తీసుకున్నారనీ పర్యటన 18 దినాలు జరిగిందని తెల్పబడినది. కాని అందులో ఆంధ్రప్రదేశ్‌లోని యేయే పత్రికల ప్రతినిధులు యీ బృందంలోఉన్నది వివరములు తెల్పబడలేదు. ఒక్క చిత్తూరు జిల్లా ప్రతినిధిని గురించి వివరములు కొన్ని అందు కన్పడెనుగాని యితర జిల్లాల నుంచి అందులో ముఖ్యముగా తెలంగాణ జిల్లాలలో ప్రత్యేకంగా మహబూబునగర జిల్లాలో పత్రికలకు ప్రతినిధులెవరు పాల్గొన్నది తెలుపబడలేదు, ప్రతిజిల్లానుంచి ఒక ప్రతినిధిని బృందములోతీసుకున్నారు. అన్నారు మహబూబునగరం జిల్లాలనుంచి పాల్గొన్న పత్రికా ప్రతినిధి యెవరో రాష్ట్ర సమాచారశాఖవారు ప్రకటింపప్రార్థన.

ఆపర్యటనలో పత్రికా ప్రతినిధుల బృందాలను తెలంగాణలోని యేమూలకూడ చూపనట్టు ఆప్రకటన వలన విశదమగు చున్నది. అంటే పత్రికా ప్రతినిధుల దృష్టిలోకి రాలేని రాకూడనిస్థాయిలోనే యింకా తెలంగాణ అభివృద్ధి పడియున్నదవి అర్థమా? ఇందులో ప్రభుత్వపు ఈ వైఖరిలో, పత్రికా ప్రతినిధులంటే అంతభయమా, లేక తెలంగాణ స్థితిని మసిపూసి మారేడు కాయలుగా దాటుకొనాలన్న రాజకీయ చతురత్వమా?

రానున్న ఎన్నికల కాలందృష్ట్యా ప్రతికాధిపతులకు మరియొక విజ్ఞప్తి గతఎన్నికల లగాయతు నేటివరకు మాప్రాంతంలో యేమి అభివృద్ధి జరిగినదో ఆ భగవంతునికేతెలుసు. ప్రజాసంస్థలూ సమితులూ ప్రకటించే ప్రచురణలూ, చేసే ప్రసంగాలపట్ల మేము విశ్వాసము పోగొట్టు కొనవలసి వచ్చినదని తెల్పుటకు చింతించుచున్నాము.

ఇక్కడి ప్రభుత్వ వివిధశాఖలఅధికారులకుగానీ, ప్రజాసంస్థల సారథులకుగానీ పత్రికా రచయితల కంటే సింహస్వప్నమా లేక పత్రికా ప్రతినిధులే వారిలో చేతులుకలిపి వార్తలను గుంజేస్తున్నారా తెలియదు. మీ పత్రికలో మాప్రాంతవార్తలు చూచుచుండుటవలన విచారించమని మిమ్ము వేడుచున్నాము. రాబోయే ఎన్నికల కాలంలోనూ మీవిలేఖరులు నిష్పాక్షికంగా, చలాకగా పనిచేసి సేకరించి వార్తలందిచునట్లూ, ప్రభుత్వము వారికి లారివిధుల నిర్వహణకు సంపూర్ణ సహకారం గావించుటకూతగిన శ్రద్ధ బూనుడని మిమ్ము వేడుచున్నాము.

ఇట్లు

ఒక గద్వాల పాఠకుడు,

—...

రేవల్లి పూర్వ విస్తరణబ్లాకు సర్ పంచుల సమావేశం

మహబూబ్‌నగర్, జన 2

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కె. రామచంద్రారెడ్డి ఎం.ఎల్.సి. అధ్యక్షతన డిసెంబరు 28 న రేవల్లి పూర్వవిస్తరణ బ్లాకు సర్ పంచులసమావేశం జరిగింది.

శ్రీ కె. రామచంద్రారెడ్డి సమాజాభివృద్ధి "అల్లావుద్దీన్ దీపం" వంటిది కాదనీ. దీనిని సాధించుటకు అందరూ కలిసి పనిచేయాలని ఉద్బోధించారు.

శ్రీ కె. జనార్దనరెడ్డి ఎం,ఎల్.ఏ, జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ కె. కొండారెడ్డి, ఆర్థికశాఖాధికారి శ్రీ మురళీధర్ రావు, జిల్లా పంచాయత్ అధికారి శ్రీ ఎం.ఎ. జబ్బార్, జిల్లా పౌరసంబంధ అధికారి శ్రీ కొరివి రామారావు మొదలగు వారు సమావేశానికి హాజరయినారు.

(ఎ.ఎన్.ఎస్)

ప్రకటన

నీలగిరి హౌజియిరీనిట్టింగ్ ఇండస్ట్రియల్ కో ఆపరేటివ్ సొసయిటి

నల్గొండ, ఆం. ప్ర.

1961 డిసెంబర్ 29 న సాయింత్రం 6-30 గంటలకు పై సొసయిటీ అధ్యక్షులు శ్రీ సోమవరపు ముత్తయ్య దుకాణములో జరిగిన సమావేశములో యీ క్రింది విధముగా తీర్మానించనైనది.

పై సంఘమును నడిపించుటకు సంఘసభ్యులు ఉద్యుక్తులుగాలేరు. తగిన ఆర్థికస్తోమతగూడ లేదు. యింటికిరాయవారు కిరాయ వకాళీచేయడం గురించి తగాదా చేయుచున్నారు. ఈ పరిస్థితులదృష్ట్యా మహాజనసభ 24 6-61 న జరుపుటకు లోగా నిర్ణయించినప్పటికి ఆరోజు సభ్యులు యెవరూ హాజరుకానందున తిరిగి 21-1-62 ఆదివారము పగలు 2 గంటలకు నీలగిరి హౌజియిరీనిట్టింగు కిరాయ యింటిలో సమావేశము జరుపుటకు తీర్మానించనైనది. సభ్యులెల్లరు యిట్టి అవకాశమును పోగొట్టక సకాలమునకు వచ్చి తమ తమ అమూల్య అభిప్రాయములు నిచ్చి సభను జయప్రదమొనరించగలరు. ఈసమావేశంలో సంఘము యొక్క పునరుద్ధరణ గురించి ఆలోచించుట కూడ జరుగును.

ఇట్లు

సోమవరపు ముత్తయ్య

అధ్యక్షులు.

2 జనవరి 1962.

ప్రత్యేక ఆటలు:
నేడు, రేపు వరకు
ప్రతిరోజు సా॥ 2-30 గం॥

ఇలవేల్పు

(తెలుగు)

శా॥ వాగేశ్వరావు. అంజలి. రేలంగి.

కమల్- హైద్రాబాద్

ఫోన్: 5886.

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం.4412

హైద్రాబాదు, జనవరి 2

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	49-00 51-00
గుజ్జులు	53-00 54-50
నెం. 19 నెంబర్లు	50-00 54-50
దొడ్డు బియ్యం	47-50 49-00
గర్కులు	48-00 50-00
వానకరాంలు	52-00 56-00
బంగారు తీగెలు	68-00 70-00
గొట్టెబియ్యం	42-00 45-00
24 నెంబర్లు	68-00 71-00
ఎస్.కె.కె. బియ్యం	67-00 69-00
కొత్తసాంబర్లు	57-00

నల్లగొండ జిల్లా ద్వితీయ వార్షికోత్సవాలకై జిల్లాలోని వివిధ తాలూకా కేంద్రాల నుండి వచ్చిన క్రీడాకారులు ఈనెల 31వ తేదీన నల్లగొండ క్రీడా స్థలంలో ప్రధాన జ్యోతిని తాము తెచ్చిన దివిటీలచే వెలిగించారు.

నల్లగొండ జిల్లా క్రీడోత్సవాలు

జిల్లా కలెక్టర్ చే ప్రారంభోత్సవం

నల్లగొండ, జన 2

నల్లగొండ జిల్లా ద్వితీయ వార్షిక క్రీడోత్సవాలను జిల్లా కలెక్టర్ అల్లయార్ ఖాన్ గతనెల 30 న యిక్కడ ప్రారంభిస్తూ క్రీడాకారులు పోటీలలో పాల్గొనే సమయములో ఖాదీ సహవాసాన్ని, క్రమశిక్షణను విరిగా పాటించాలని హితవుచెప్పారు. జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడోత్సవాలకు ఆర్థిక సహాయం చేయ నిశ్చయించినందుకు రాష్ట్ర క్రీడాకారుల సంఘాన్ని ఆయన అభినందించారు.

ఈ సందర్భంలో నిర్వహించబడే వివిధ పోటీలందు 60 జట్లు పాల్గొంటున్నాయి. బాలికలకొరకు ప్రత్యేక పోటీలు జరుగుతాయి. బహుళార్థ సాధకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ విశ్వనారాయణ వందన సమర్పణ చేశారు.

దేవరకొండ తాలూకాలో లావుని పట్టాభూముల పంపిణీ

దేవరకొండ, జనవరి 1

అల్లాయార్ ఖాన్ కలెక్టరు నల్లకొండగారు 3 రోజుల దౌరాలో సుమారు 150 మంది కాస్తుకార్లకు, లావుని భూములు పట్టాలు పంపిణీ చేసిరి. ఈ సంవత్సరాలములో సమయముపై వర్షాలు పడనందున పరిపంట తక్కువ అయినందున దేవరకొండ తాలూకా గ్రామాదులకైతల కొకైర శ్రీ కలెక్టర్ గారు పేర్ ప్రెస్ షాపు కో. ఆ. మార్కెటింగ్ సొసైటి దేవరకొండ ద్వారా వియ్యము ప్లయిచేస్తున్నారు. చాలా మంది రైతులు-బకాయి-తకావి-వ-అంబుమన్ రకాల వగైరాల విషయమై అడుగగా రైతులకు తగు సమాధానము చెప్పుచు సాధ్యమైనంత త్వరలో డబ్బు కట్టటానికి చెప్పినారు. ప్రజల కొరకై- మీ తాలూకాలో డెవలప్ మెంట్ పథకాన రోడ్లు, స్కూళ్ళు బావులు మరియు దవాఖానాలపై లక్షలరూపాయలు గవర్నమెంట్ వారు ఖర్చు పెడుతున్నారని చెప్పినారు.

సదాశివపేట చేనేత సహకార సంఘం

నూతన పాలక వర్గం

హైద్రాబాదు, జనవరి 2

సదాశివపేట చేనేత సహకార సంఘ 12 వ వార్షిక సమావేశం గతనెల 29 న శ్రీ జి. అడివయ్య అధ్యక్షతన జరిగింది. శ్రీ చెన్న జ్ఞానోబ సమావేశాన్ని ప్రారంభించారు సంగారెడ్డి సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ వి. నరసింహారెడ్డి చేనేత పని వారు బ్యాంకులోవున్న సంస్థ షేర్ల ధనాన్ని పెంపుచేస్తే తగినంత ఋణాన్ని సకాలంలో బ్యాంకు మంజూరు చేయగలదన్నారు. శ్రీ ఎ. చెన్నకేశవులు సభలో ప్రసంగించారు. తర్వాత కార్యదర్శి తన నివేదికను సమావేశంలో చదివారు. అనంతరం జరిగిన సంఘ పాలకవర్గ ఎన్నికలలో శ్రీ జి అడివయ్య నూతన అధ్యక్షులుగా యెన్నుకైనారు. ఈ క్రింది వారు పాలక వర్గానికి యెనికైనారు. ఉపాధ్యక్షులు శ్రీ శ్రీరాం అనంతరా, కార్యదర్శి శ్రీ గంజి నారాయణ, కోశాధికారి శ్రీ జి. రామయ్య.

మహబూబ్‌నగర్ జిల్లా రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్ల సమావేశం

మహబూబ్‌నగర్, జనవరి 2

డిసెంబరు 28 న మహబూబ్‌నగర్ జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారుల సమావేశం జరిగినది. కలెక్టరు శ్రీ గులాం దస్తగీర్ ఖురేషి అధ్యక్షత వహించారు. చిన్న మొత్తముల పొదుపుద్వారా రూ. 8 లక్షలు ప్రోగు చేయుటకు ఒక బెనిఫిట్ షో జరుపుటకు నిర్ణయించబడినది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంతవరకు 15 లక్షలు పెట్టుబడి పెట్టబడినవని, వసూలు కావల్సిన మొత్తం 20 లక్షలని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుత ప్రణాళికలో పొదుపు ప్రాధాన్యమును వివరిస్తూ బెనిఫిట్ షో జనవరి 26న నిర్వహింపబడునని తెలిపారు. (ఎ ఎన్. ఎస్)

మైసూరు గవర్నర్ సింహాచల దర్శన

విశాఖపట్నం, జనవరి 2

మైసూర్ గవర్నర్ శ్రీ జయచామరాజ వడయార్, ఆయన భార్య నేడు సింహాచల దేవాలయాన్ని దర్శించి మధ్యాహ్నం భద్రాచలానికి వెళ్ళారు. దేవాలయం దగ్గర పూజారులు రాజలాంఛనాలతో గవర్నర్‌కు స్వాగతమిచ్చి జలతారు శిఖరతలపాగాను బహూకరించారు.

ఇదివరకెన్నడు మీరు చూడనట్టి నవీనమైన హాస్యము, నాజూకైన నటనలో నిండిన ఉత్తమ చిత్రం.

అన్నపూర్ణా వారి:

ఇద్దరు మిత్రులు

(తెలుగు)

నిర్మాత: డి. మధుసూదన రావు బి. ఎ.

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు

సంగీతం: యస్. రాజేశ్వర రావు.

★

తారాగణం: నాగేశ్వర రావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, రాజసులోచన, ఇ. వి. సరోజ, జి. వరలక్ష్మి, శారద, సూర్యకాంతం



★

దీపక్ మహల్ - హైద్రాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

మరియు శ్రీ నివాస్ - వరంగల్.

—నవయుగ రిలీజ్.

రామాయణము నుండి ఒక పవిత్రమైన ఘట్టం.

ప్రేమ, శాంతి పద్ధతుల ద్వారా వైరము, దౌర్జన్యమును గెలుపొందిన ఒక మహాపురుషుని గాథ

చిత్రభారతి వారి:

రామలీల

(ఈస్ట్ మ్యాన్ కలర్)

తా: అభిభట్టాచార్య, జయశ్రీ, లీలాఛట్నీస్, బిపిన్ గుప్త.

దర్శకత్వం:- చంద్రకాంత్. సంగీతం: యస్. యన్. త్రిపాఠి.

తదుపరి మాటకు [illegible]

అశోక్ - హైద్రాబాద్. మనోహర్ - సికింద్రాబాద్.

Editer Printed and Published by N Narotham Reddy M A. for the Golkonda Publications Ltd at Golkonda Printing press Hyderabad- A. p.

పాఠశాల భవన ప్రారంభోత్సవం

ముసలమడుగు గ్రామంలో జిల్లా కలెక్టరుచే

ఖమ్మం, జనవరి 2

వైరా పంచాయతీసమితి ప్రాంతానికి చెందిన ముసలమడుగు గ్రామంలో గత నెల 28 న ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ వి శ్రీనివాసాచారి కొత్తగా నిర్మించిన పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనం నిర్మించడానికి రూ 9 వేలు వెచ్చించబడ్డాయి. ఈ మొత్తం సమకూర డానికి ప్రజలు, పంచాయతీ సమితి విరాళాలు యివ్వటము జరిగింది. పాఠశాల భవన ప్రారంభోత్సవానికి ముందు జిల్లా కలెక్టరు గ్రామంలో "పంచాయతీ ఘర్" కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభలో గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ చింతనిప్పు వారాయణ ముసలమడుగు గ్రామం నుంచి పి డబ్ల్యు డి రోడ్డు వరకు ఒక అప్రోచ్ రోడ్డు నిర్మించవలసిందని కలెక్టరును కోరుతూ యీ రోడ్డు నిర్మాణానికై స్థానిక ప్రజలు విరాళముగా డబ్బును సమకూర్చగలరని తెలిపారు. బ్లాక్ అభివృద్ధి శాఖాధికారి శ్రీ కె రాఘవ రంగారావు పాఠశాల భవనం నిర్మించినందుకు తమ సంతృప్తిని ప్రకటించారు. కలెక్టర్ శ్రీ శ్రీనివాసాచారి నభికుల నుద్దేశించి మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయ భవనాన్ని నిర్మించుకోవటంతోటే గ్రామస్తులు తృప్తిపడరాదని గ్రామం సర్వతోముఖంగా అభివృద్ధి చెందుటకై ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు వందన సమర్పణ చేశారు. అనంతరం సంచార్య ప్రదర్శించ బడినది.

—...

ఆర్మూర్ ప్రాథమిక శిక్షణాలయము

జనవరి ఎన్నికలు

ఆర్మూర్, జనవరి 2

స్థానిక ప్రాథమిక శిక్షణాలయములో జనవరి మాసపు మంత్రి మండలి ఎన్నికలు గత మాసాంతమున జరిగినవి ఈఎన్నికలు జనవరి మాసములో జరిగే "బేక్ వారోత్సవము" ను విజయవంతము చేయుటకు సమర్థవంతులైన మంత్రులు కావలెనని ప్రతిమాసము మాదిరి బ్యాచువారిగకాక జనరల్ గ జరిగినవి.

ప్రధాన మంత్రిగ వి వెంకటేశము, ఉపప్రధాన మంత్రిగ కె. రాములు, ఆహారమంత్రిగ టి ముకుందరావు, ఉప ఆహారమంత్రిగ వి. వామన్, సాంస్కృతిక మంత్రిగ యస్. ప్రతాపరెడ్డి ఆరోగ్యమంత్రిగ కె. రాధాకిషన్, అంతరంగిక మంత్రిగ యస్, లక్ష్మణాచారి, ఉప అంతరంగిక మంత్రిగ యల్. గంగారెడ్డి; పరిశుభ్రత మంత్రిగ బి ఆగమయ్య ఎన్నుకోబడినారు.

.....

ఆలేరు ఉపాధ్యాయ సంఘ సమితి కార్యాలయ ప్రారంభోత్సవము

భువనగిరి, జన 2

జిల్లా నల్లగొండలోని ఆలేరు సమితి ఉపాధ్యాయ సంఘ కార్యాలయ ప్రారంభోత్సవము డిసెంబర్ 30 న శ్రీ కె. హరిశ్చంద్రారెడ్డి (పంచాయితీ సమితి అధ్యక్షులు) చే జరిగింది శ్రీ కె అనంతరెడ్డి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ సర్వసభ్య సమావేశములో శ్రీ కె. హరిశ్చంద్రారెడ్డి, శ్రీ ఎ. పాన్నారెడ్డి కార్యదర్శి కె. సత్యనారాయణ కోరికపై ఉపాధ్యాయ సంఘ భవనమునకై స్థలము నివ్వగలనని వాగ్దానముచేసిరి. శ్రీ హన్మంత్ రెడ్డి (స. అధ్యక్షులు జి. నల్లగొండ) మరియు శ్రీ జగన్నాధరావు కడువు బత్తెం విభేదీకరణ పథకము కొరకు కొత్త జీతాల స్కేళ్ళకు అప్లన్ ఇచ్చే విషయముపై మాట్లాడిరి

.....

శ్రీ నెహ్రూ భువనేశ్వర్‌కు ప్రయాణం

గౌహతి, జనవరి 2

ప్రధాని శ్రీ నెహ్రూ బోర్ ఝార్ నుండి నేటి ఉదయం 9-30 గంటలకు భువనేశ్వర్‌కు వెళ్ళారు. విమానాశ్రయంలో గవర్నర్ జనరల్ యస్. ఎమ్. శ్రీ నగేశ్, ముఖ్యమంత్రి శ్రీ బి. పి ఛాలియా, తదితర అధికారులు అనధికారులు ఆయనకు వీడ్కోలుయిచ్చారు.

—...

ఆంధ్రప్రదేశ్ మంటపం

హైద్రాబాదు, జనవరి 2

ఢిల్లీలో జరుగుతున్న భారత పారిశ్రామిక ప్రదర్శనంలోని ఆంధ్రప్రదేశ్ మంటపాన్ని 1961 డిసెంబరు 24 వ తేదీన 15,672 మంది. డిసెంబరు 25వ తేదీన 13,112 మంది సందర్శించారు. ప్రదర్శనాన్ని ప్రారంభించినప్పటినుంచి ఇప్పటివరకు మొత్తం 8,83,864మంది ప్రజలు ఈ మంటపాన్ని చూచారు.



సేద్యానికి పనికివచ్చే ఉత్తమపశువుల తయారీకి, పాలఉత్పత్తిని పెంచడానికి మనదేశంలో పశుసంపద అభివృద్ధికి ప్రభుత్వం అధిక శ్రద్ధ తీసుకుంటున్నది ఈచిత్రంలో సాహివాల్ ఎద్దును చూడవచ్చును.

మహబూబ్‌నగర్ కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

(మా. వి.)

జడ్చర్ల, జనవరి 2

మహబూబ్‌నగరంజిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులగు పాగా పుల్లారెడ్డి గారి అధ్వర్యములో డిసెంబర్ 31వ తేదీ జడిచర్ల స్థానికమందు జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశముజరిగినది. జిల్లామొత్తంలో రెండు తాలూకాలు తప్ప మిగత పది తాలూకాల నుండి దాదాపు 80మంది కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరైనారు డి.సి.సి సభ్యులుహాసన్ మహమ్మద్ పహిల్వాన్ నాగారు యేగూరి చిన్నప్ప (యం. యల్. ఏ.) గారు స్థానిక ప్రముఖులు పత్రికాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాగాపుల్లారెడ్డి ప్రసంగిస్తూ అఖిలభారత కాంగ్రెసు ఎన్నికల సంఘంద్వారా మహబూబునగరం జిల్లాలో కాంగ్రెసు టిక్కెట్ల పంపకం జరిగిన తీరువల్ల కార్యకర్తలలో అసంతృప్తి ప్రబలి కాంగ్రెసు అభ్యర్థుల అపజయానికి దారితీయునట్లున్నదన్నారు. ఈమధ్య కాంగ్రెసు అభ్యర్థుల నీలంసంజీవరెడ్డిగారు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయంపట్ల అవకతవకలు జరిగిన యెడల నామినేషన్ పత్రాలు రాబులుచేసే తేదీవరకు తెలిసివాటిని సరిదిద్దుటకు వీలునారం ప్రకటించారు. కనుక మన జిల్లాలోని పరిస్థితులను ఆయానియోజకవర్గాలలో కాంగ్రెసు అభ్యర్థుల వాతావరణమును విపులముగా తెలియవరచిరి. డి. సి. సి. సభ్యులు పహిల్వాను మాట్లాడుతూ మహబూబునగర నియోజకవర్గంలో ఒక ముస్లింను కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించటమువల్ల వాతావరణము కలుషితమై కాంగ్రెసు అభ్యర్థి అపజయానికి దారితీయు చున్నదన్నారు. తాలూకాలనుండి వచ్చిన కాంగ్రెసు కార్యకర్తలు తమ తమ తాలూకాలలోని స్థితిగతులను వివరిస్తూ నిజాయితీగల కాంగ్రెసు అభ్యర్థులను ముందుకు తేవటానికై కృషి జరుగుట మంచిదని తెలిపిరి. జిల్లాలో కాంగ్రెస్ విజయము సాధించాలంటే ప్రస్తుతము నిర్ణయించబడిన కాంగ్రెసు అభ్యర్థులలో చాలా మార్పు అవసరము కాబట్టి జిల్లాలోని కాంగ్రెసు కార్యకర్తలంతా జిల్లాస్థాయిలో ఒక సమావేశము జరిపి తీర్మానము గావించి ఆ తీర్మానమును అఖిలభారత కాంగ్రెస్ వారికి ప్రదేశ్ కాంగ్రెసు వారికి పంపవలెనని శ్రీ పుల్లారెడ్డి తెలిపిరి.

జనవరి రెండవ వారములో జిల్లా స్థాయిలో ఒకకన్వెన్షన్ జరుపుటకై ఈసమావేశములో నిర్ణయించబడినది.

—

జూనియర్ సరిఫైడ్ పాఠశాల బ్యాండుజట్టు

హైద్రాబాదు, జనవరి 2

హైద్రాబాదులోని బాలుర జూనియర్ సర్టిఫైడ్ పాఠశాలబ్యాండు, ప్రభుత్వం, ప్రయివేటు కార్యక్రమాల సందర్భంలో కిరాయపద్ధతిన బ్యాండు వాద్యం వాయించడానికి ప్రభుత్వము అనుమతి ఇచ్చింది. బ్యాండు వాద్యానికి దిగువరేట్లు చెల్లించాలి.

1. రెండుగంటలవ్యవధిగలప్రభుత్వం కార్యక్రమాలు రూ.15-00 2. రెండు గంటల వ్యవధిగల ప్రయివేటు కార్యక్రమాలు రూ. 20-00 3. రెండు గంటల వ్యవధిగల టైలుశాఖస్టాఫ్ ప్రైవేటు కార్యక్రమాలు రు. 15-00

.....

కార్మికసంఘం నమోదు

హైద్రాబాదు, జనవరి 2

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ లైసెన్సుపొందిన పోర్టర్ల సంఘం (విజయవాడ బస్‌స్టాండుద్ద) కార్మిక సంఘాల చట్టంక్రింద నమోదు చేయబడింది. ఈ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీయుతులు అబ్దుల్ రహీమ్, ఏ. రామారావుగారలువ్యవహరిస్తారు.

"రాజకీయ బాధితుడు"

ప్రభుత్వ నిర్వచనం

హైద్రాబాదు, జనవరి 2

రాజకీయ బాధితుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు లేదా ఇతర విద్యా సౌకర్యాలు లభింపజేసే పథకానికి సంబంధించి, "రాజకీయ బాధితుడు" - అనేమాటకు భారత ప్రభుత్వం దిగువ వివరణను ప్రకటించింది -

ఈపదానికి ఇదివరకేఇచ్చిన నిర్వచనం ఇది:-

"రాజకీయ బాధితుడుఅంటేభారత దేశ విమోచనానికై జరిగిన జాతీయోద్యమంలో పాల్గొన్న కారణముగా ఆరు మాసాలకు తగ్గకుండా జైలు శిక్షను కానీ లేక డిటెన్షన్ను కాని అనుభవించినవ్యక్తి లేదా ప్రదర్శనలో పాల్గొన్నప్పుడు కానీ లేక డిటెన్షనులో వున్నప్పుడు కాని మరణించిన లేక వధించబడిన వ్యక్తి లేదా మరణశిక్ష విధించబడినవ్యక్తి కాల్పులమూలముగా కానీ లాఠీ ఛార్జివల్ల కాని శాశ్వతంగా దుర్బలుడైన వ్యక్తి ఉద్యోగం లేదా జీవనాధారంకోల్పోయినవ్యక్తి పూర్తి ఆస్తిని కానీ లేదా కొంత భాగాన్ని కాని కోల్పోయిన వ్యక్తి".

రాజకీయ బాధితుడంటే - కేవలం శిక్షను కానీ డిటెన్షన్ను కాని ఒకేసారి ఆరువేలరకు తగ్గకుండా అనుభవించిన వ్యక్తి అని ఈ నిర్వచనములో లేదు కాబట్టి భారత విమోచనానికై జరిగినజాతీయోద్యమాలలోపాల్గొన్న ఫలితముగా మధ్యమధ్య కొద్దికాలము పాటు జైలుశిక్ష లేక డిటెన్షన్ను అనుభవించినవారు కూడా రాజకీయ బాధితులుగా పరిగణించ బడుతారు. అయితే ఈ విధముగా అనుభవించిన జైలుశిక్ష లేక డిటెన్షనుల మొత్తం కాలంఆరునెలలకుతగ్గకుండావుండాలి.

—

"సౌజన్య వారోత్సవాలు"

హైద్రాబాద్, జనవరి 2

1962వ సంవత్సరంనుంచి ప్రతిసంవత్సరం జనవరి 26 వ తేదీ లగాయతు ఫిబ్రవరి 1 వ తేదీ వరకు పరిపూర్ణమయిన పారిశుద్ధ్య వారోత్సవంతో సహా "సౌజన్య వారోత్సవాలు" జరుపవలసిందిగా వైద్యశాఖకైరెక్టరు రాష్ట్రంలోని ఆసుపత్రులసూపరింటెండెంట్లకు, జిల్లావైద్యశాఖాధికార్లకూ, ఇతర సంస్థలఅధిపతులందరికీ ఒకప్రకటనద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలోఇతరులకు ఆసక్తినీ, ప్రోత్సాహాన్నీ కలిగించే నిమిత్తం ఆసుపత్రులలో అన్నిటికంటె మంచిస్థితిలో వుంచిన వార్డులకు బహుమతి ఇవ్వటానికి నిశ్చయించబడినట్లుకూడా ఆయనఆప్రకటనలోనివరించారు.

—...

వెండిబంగారుధరలు

సముద్రాల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4830.

హైద్రాబాదు, జనవరి 2

బంగారం 10 గ్రాం	120-25
అశోక్ చీప్ ,,	120-75
నవరత్న	97-00
వెండి (1కిలోగ్రాంధర)	209-00
చిల్లర (10గ్రాంలధర)	2-12

లాంచి ప్రమాదంలో మృతులసంఖ్య

రత్నగిరి, జన 2

రత్నగిరికి 160 మైళ్ళ దూరంలో బాన్‌కోట్ క్రీక్ వద్ద నిన్న జరిగిన లాంచి ప్రమాదంలో కనీసం 63 గురు చనిపోయి ఉంటారని తాజా సమాచారంఅందింది. ...—

ట్రక్కుబోల్తాపడి నలుగురి మృతి

జాలిపాడ (ఒరిస్సా), జన 2

ఇక్కడికి 82 మైళ్ళ దూరంలోగల కరాంజయ-ఠాకుర్ మండారోడ్డుపై నిన్న ఒకట్రక్కు బోల్తాపడి విహారయాత్రకై బయలుదేరిన నలుగురుచనిపోయారు. మరోపదిమందికి గాయాలు తగిలాయి.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ దేశాయి నేటి మధ్యాహ్నం 12-30

నిముషాలకు ప్రయివేటు విమానంలో పాట్నాకు వెళ్ళిపోతారు.

సత్కారము

అఖిల భారత పారిశ్రామిక పరిశ్రమములో ఇన్ ఫెన్ టోస్ స్టాల్, మనోహరమైన ఫిలిమ్ షోస్ విశాలముగా స్క్రీన్ చేయించు కొనుటకు ఆహ్వానించు చున్నది. మీ పిల్లలను తెచ్చుట మరువకండి.

జిల్లా పరిషత్ మహబూబ్‌నగర్

టెండర్లను తిరిగి పిలుపు

చిన్న టెండర్ నోటీసు

మహబూబ్‌నగర్ యందు జిల్లా పరిషత్ కార్యాలయమును నిర్మించుటకుగాను రిజిష్టర్డు కంట్రాక్టర్లు మరియు ఫర్మ్స్‌నుండి సీల్డు టెండర్లు 16-1-1962 తేది సా॥ 3-30 గం. ఈ క్రింద సంతకము చేసిన వారికి అందునట్లు పంపవలసినదిగా కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజున సా॥ 4-00 గంటలకు టెండర్ దార్ల సమక్షమున తెరవబడును.

వివరములు:

పని పేరు:-	మహబూబ్‌నగర్ యందు జిల్లా పరిషత్ కార్యాలయ నిర్మాణము.
ఎస్టిమేట్ మొత్తము:-	రు. 3,30,000/-
కాంట్రాక్టు మొత్తము:-	రు. 2,82,220/-
డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్టు పైకము:-	రు. ...7,056/-
డిపాజిట్ చేయవలసిన ధరావత్తు పైకము:-	రు 7,056/- అగ్రిమెంట్ బాండ్లుఅమలు జరుపునప్పుడు కట్టవలసిన పైకము.
కంట్రాక్టు విధానము:-	పూర్తి పైకము.
పూర్తి చేయవలసిన కాలము:-	ఒక సంవత్సరము.

టెండర్ షెడ్యూల్స్, ప్లానులు, స్పెసిఫికేషన్లు మొదలగునవి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా పరిషత్ మహబూబ్‌నగర్, వారి కార్యాలయమునుండి నెట్టు ఒకటింటికి రు. 20-40 న. పై. పొప్పుక నగదు చెల్లించినను లేక మనీ యార్డరు ద్వారా పంపినను కార్యాలయము పని చేయు రోజులలో 2-1-1962 నుండి 15-1-1962 వరకు పొందగలరు.

ఎర్నెస్టుపైకము, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్, మహబూబ్‌నగర్ బ్రాంచిలోగాని లేక మహబూబ్‌నగర్ జిల్లాలోని ఏ సబ్ ట్రెజరీలోగాని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా పరిషత్ వారి పేర ఈ క్రింద తెలుపబడిన హెడ్ ఆఫ్ అకౌంట్ క్రింద జమకట్టి సదరు చలాను టెండర్‌కు జతపరచి పంపవలెను.

హెడ్ ఆఫ్ అకౌంటు

యస్. II డిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్ డిపాజిట్స్ నాట్ బేరింగ్ ఇంటరెస్ట్, (8) అదర్ డిపాజిట్స్ అకౌంట్స్, డిపాజిట్స్ ఆఫ్ లోకల్ ఫండ్స్.

(ఎ) డిస్ట్రిక్ట్ ఫండ్స్.

I (బి) జిల్లా పరిషత్ ఫండ్స్ జిల్లా మహబూబ్‌నగర్.

ఈ క్రింద సంతకము చేసినవారు కాని లేక మరి ఏ ఇతర అధికారము గల ఉద్యోగిగాని ఏ టెండర్‌గాని లేక అన్ని టెండర్లుగాని నిరాకరించే అధికారముకలదు.

నోటు:- కంట్రాక్టర్లు మరియు ఫర్మ్స్ వారి పేర్లను కంట్రాక్టర్లుగా జిల్లా పరిషత్, మహబూబ్‌నగర్, వారి కార్యాలయములో రు. 25/-లు చెల్లించి రిజిష్టర్ చేయించుకోవలెను. మరియు తహసీల్ దార్ పదవికి తక్కువగానటువంటి రెవిన్యూ ఉద్యోగి నుండి సాల్వెన్సీ సర్టిఫికెట్టుగాని లేక పి. డబ్ల్యు. డి. తదితర డిపార్టుమెంటులలో రిజిష్టరయిన యెడల అట్టి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల నకళ్ళుగాని పంపవలెను.

(సం) × ×

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,

జిల్లా పరిషత్, మహబూబ్‌నగర్.

వివిధ రకములలో మీకు కావలసిన

లైసికిళ్ళు, విడిభాగములు

మరియు

ఉపకరణములు అన్ని సైజులలో.

సైకిల్ టైర్లు మరియు ట్యూబులుకూడ గలవు.

ఒకసారి దయచేయండి:

రాయల్ ఏజన్సీస్

నెం. 15-9-860 మహబూబ్‌గంజ్ కార్నర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ ప్రక్క. హైద్రాబాద్ ఫోన్: 4846

నోట్: అడ్రసులో మార్పును గమనించండి.

5-1-62 (శుక్రవారం) మ్యాటినీతో ప్రారంభం

మహా మహావీరులనుగూడ పందెంలో చిత్తుచేసిన యుక్తిమతిని చిటికెలో గెలిచి చేపట్టిన విజయుని విచిత్రగాథ

యన్. ఏ. టి. వారి:

గులేబకావళికథ

(సు

తా॥ యన్. టి. రామారావు, జమున, ముక్కామల, రాజబాల, ఋష్యేంద్రమణి.

నిర్మాతలు: యన్. త్రివిక్రమరావు.

లిరిక్స్: సి. నారాయణరెడ్డి

ఒకే పర్యాయము:

ప్రభాత్ - హైద్రాబాద్ అలంకార్ - సికింద్రాబాద్

రెండు థియేటర్లలోను శుక్రవారము 3 ఆటలు: శని, ఆదివారములలో 4 ఆటలు:

మరియు రామా - వరంగల్ శ్రీ ప్రభాత్ - నిజామాబాద్

—విజయ రిలీజ్.